ప్రజాశక్తి

సోమవారం 5 జనవరి 2026

12 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి



ఎర్ర సముద్రం

- జెండాలు ఎత్తిపట్టి కదిలిన కార్మిక సైన్యం
- ఉత్తేజం నింపిన సిఐటియు అఖిల భారత మహాసభ
- మహాప్రదర్శన, బహిరంగ సభకు పోటెత్తిన జనం
- బలమైన ఐక్య పోరాటాలకు నేతల పిలుపు

ఎర్ర జెండాలు చేతబట్టి భారీ ప్రదర్శనలో పాల్గొన్న కార్మికులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ నగరం 'ఎర్ర సముద్రం'గా మారింది. ఎటు చూసినా ఎర్రజెండాలే కానవచ్చాయి. వేలాదిగా కార్మికులు, ప్రజలు తరలివచ్చారు. కార్మిక పండగలో భాగస్వాములయ్యారు. విశాఖ నగరంలోని ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న సిఐటియు 18వ అఖిల భారత మహాసభ ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా చివరి రోజు మహా ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించారు. మహా ప్రదర్శన విశాఖ ఆర్‌టిసి కాంప్లెక్స్ సమీపంలోని ఎల్‌ఐసి బిల్డింగ్ పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైంది. భారీగా కదిలొచ్చిన కార్మిక దండుతో డాబాగార్డెన్స్, జగదాంబ జంక్షన్, డాల్ఫిన్ హోటల్, పూర్ణా మార్కెట్, వెలంపేట మీదుగా నగరంలోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియానికి చేరుకుంది. అక్కడ భారీ బహిరంగ సభ జరిగింది. మహా ప్రదర్శన అగ్రభాగాన రెడ్ డ్రస్ వాలంటీర్ల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎర్రజెండాలతో అలంకరించిన వాహనం పై నుంచి సిఐటియు అగ్ర నాయకులు నగర వాసులకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. మహా ప్రదర్శనకు ఎక్కడికక్కడ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. మహా ప్రదర్శన జరిగిన ప్రాంతమంతా 'కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, అప్ అప్ సోషలిజం వంటి నినాదాలు హోరెత్తాయి. నగరంలో ఏ దారిలో చూసినా ఎర్రజెండా పట్టుకుని మిగతా 2లో..



మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు, వేదికపై కరీం, సుదీప్ దత్తా, హేమలత తదితరులు

ఆదివాసీలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

వార్త 2లో..

హనీట్రాప్, ఫేక్ ట్రేడింగ్ పేరుతో మోసాలు

వార్త 2లో..

'జీవన్ ప్రమాణ్' నమోదు తప్పనిసరి

- పెన్షనర్లకు జనవరి 1 నుంచి 28 వరకూ అందుబాటులో ట్రెజరీ సేవలు
- సీతమ్మధార ఉప ఖజానా కార్యాలయం ఇన్‌ఛార్జి డిటిఒ ఆనంద్‌కుమార్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో





జిల్లాలోని రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు కుటుంబ పింఛనుదారులు జీవన్ ప్రమాణ్ -2026 కింద జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28లోపు తప్పనిసరిగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉంది. లేని పక్షంలో పింఛన్ల చెల్లింపు నిలిచిపోయే అవకాశం ఉంటుందని సీతమ్మధార ఉప ఖజానా కార్యాలయం ఇన్‌ఛార్జి డిటిఓ కిల్లాటి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. ఆయా ధ్రువపత్రాల స్వీకరణకు ఏర్పాట్లు చేస్తున్నామని, జిల్లాలో దాదాపు 18వేల మంది పింఛనుదారులు ఉన్నారని వెల్లడించారు. ప్రజాశక్తికి ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఎలా దరఖాస్తు చేయాలి?

అర్హులైన వారు ఆధార్ కేంద్రాల ద్వారా వివరాలు నమోదు చేసుకోవచ్చు. సంబంధిత ఉపఖజానా కార్యాలయాలు, బ్యాంకులు, మీ సేవా కేంద్రాల ద్వారా ధ్రువీకరణ పత్రాలు సమర్పించొచ్చు. అనారోగ్యంతో కదల్లేని స్థితిలో ఉన్న వారు తపాలా శాఖ ద్వారా సంబంధిత ఎస్‌టిఓ కార్యాలయానికి ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది. ఆయా సందర్భాల్లో ఎస్టిఇఒ వీడియో కాల్ ద్వారా మాట్లాడి వివరాలను ధ్రువీకరిస్తారు. విదేశాల్లో ఉన్నవారు భారత దౌత్యకార్యాలయం ప్రతినిధి ద్వారా ధ్రువీకరించిన పత్రాన్ని తపాలాశాఖ ద్వారా ఎస్‌టిఓ కార్యాలయానికి పంపాలి. పింఛనుదారులు ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, పిపిఓ నెంబరు, ఓటిపి నమోదుకు మొబైల్ నెంబరు వంటి వివరాలను జత చేయాల్సి ఉంటుంది.

పెన్షనర్స్ ఎంతమంది ఉన్నారు? ఎలాంటి సేవలు అందిస్తున్నారు?

సర్వీస్ పెన్సనర్స్ 10,315, ఫ్యామిలీ పెన్షనర్స్ 7,702 మా కార్యాలయం పరిధిలో ఉన్నారు. ప్రతినెలా పెన్షన్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్, డెత్ రిలీఫ్, పెన్షన్ ఏరియర్ ఈ కార్యాలయం నుంచి మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఎర్ర సముద్రం

ఇందిర ప్రియదర్శిని స్టేడియంవైపు కదులుతున్న కార్మికులే కానవచ్చారు.

ప్రైవేటీకరణ, మతతత్వ విధానాలను తిప్పికొట్టాలి : నేతల పిలుపు

బహిరంగ సభలో సిఐటియు అఖిల భారత నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదీప్ దత్తా, కరీం మాట్లాడుతూ కార్మికవర్గం దేశంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ముందడుగు వేయడం తప్ప వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. దేశంలోని అన్ని తరగతుల కార్మికుల సమస్యలపైనా సిఐటియు పోరాడుతుందన్నారు. దేశమంతటా నిర్బంధం పెరుగుతోందని, సిఎంలు, మంత్రులు కార్మిక నాయకులను కలవనివ్వడం లేదని, హౌస్ అరెస్టులకు తెగబడుతున్నారని తెలిపారు. కార్మికవర్గాన్ని శత్రువుగా చూస్తున్నారని మండిపడ్డారు. కార్మిక శక్తిని ప్రభుత్వాలకు చూపాలంటే ఐక్యపోరాటాలు పెరగాలన్నారు. సంఘం అఖిల భారత ఉపాధ్యక్షులు తపన్ సేన్ మాట్లాడుతూ విశాఖలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలను కేంద్ర ప్రభుత్వం ఎలా బలహీనం చేయాలని చూస్తుందో వివరించారు. ప్రైవేటీకరణ, మతతత్వ విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటాన్ని కొనియాడారు. కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేసే కుట్రలపై పోరాడుతున్న విశాఖ కార్మికవర్గం మంచి తెగువను చూపుతోందన్నారు. మరిన్ని సమరశీల ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ఉపాధ్యక్షులు డాక్టర్ కె.హేమలత మాట్లాడుతూ సిఐటియు మహాసభలో దేశ వ్యాప్తంగా 1350 మంది ప్రతినిధులు పాల్గొన్నారని, భవిష్యత్ పోరాటాలను మరింత ఉధృతం చేయాలని నిర్ణయించామని చెప్పారు. ఫిబ్రవరి 12న లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ సంపద సృష్టించే కార్మిక వర్గంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని అన్నారు. పనికి తగ్గ వేతనాలు ఇవ్వడం లేదన్నారు. కార్మిక అనుకూల విధానాలు, సంక్షేమంలో వెనిజులా, క్యూబా వంటి దేశాలు, మన దేశంలోని కేరళ ఎంతో ఆదర్శమన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను సిఐటియు ఎలా అడ్డుకున్నదీ వివరించారు.

'జీవన్ ప్రమాణ్' నమోదు తప్పనిసరి

అందిస్తున్న సేవలు. జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 వరకు జీవన్ ప్రమాణ్ సేవలు అందబోతున్నాయి. ఈనెల 19వ తేదీన ఉడా చిల్డ్రన్ ఎరీనాలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎజి ఆదాలత్ నిర్వహించడం జరుగుతుంది. సమస్యలు గల పెన్షనర్లు ఈ కార్యక్రమంలో వారి సమస్యలకు పరిష్కారం లభించనుంది. ఈ అవకాశాన్ని పెన్షనర్లంతా సద్వినియోగం చేసుకోగలరని కోరుతున్నాం.

స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని సిఐఫ్‌టియుఐ మత్స్యకార మహిళా సంఘం అధ్యక్షురాలు ఎం.లక్ష్మి డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ రక్షణకై జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాదని తెలుగుదేశం నాయకులు అదేపనిగా చెప్పడం కాదని, ఆ విషయం కేంద్ర మోడీ ప్రభుత్వంతో చెప్పించాలని కోరారు. స్టీల్‌ప్లాంట్‌లో అనేక విభాగాలను ఒక్కొక్కటిగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారని అంటే ఇది ప్రైవేటీకరణ కాదా? అని ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్‌లో తొలగించిన సుమారు 5000 మంది కాంట్రాక్టు కార్మికులను తిరిగి విధుల్లో చేర్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామయ్యమ్మ, గుణ, రమ్య, ఎల్లమ్మ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ట్రెడిషనల్ డ్యాన్స్ కాంగ్రెస్

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : నగరంలోని బీచ్‌రోడ్ ఎంజిఎం లాన్-1 వేదికగా 'ఇంటర్నేషనల్ ట్రెడిషనల్ డాన్స్ కాంగ్రెస్-2026' వేడుకలు ఘనంగా నిర్వహించారు. నటరాజ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విఎంఆర్డిఎ ఛైర్మన్ ఎంవి.ప్రణవ్ గోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖపట్నం కళలకు పుట్టినిల్లని, ఎంతో మంది కళాకారులు తమ ప్రతిభతో నగర కీర్తిని విశ్వవ్యాప్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం , విఎంఆర్డిఎ ద్వారా కళాకారులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

19న డప్పు కళాకారుల సమస్యలపై ఆందోళనలు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : డప్పు కళాకారుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 19న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఆందోళనలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆనంద్‌బాబు పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఆదివారం ఎపిడికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. కరుణాకర్ అధ్యక్షతన సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో జరిగింది. సమావేశంలో ఆనంద్ బాబు, కెవిపియస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఓ.నల్లప్ప, ఆండ్ర మాల్యాద్రి, ఉపాధ్యక్షులు తిరికోటి చిరంజీవి, ఎపిడికెయస్ ప్రకాశం జిల్లా కార్యదర్శి సూరి, సత్యసాయి జిల్లా కార్యదర్శి హనుమయ్య, చిత్తూరు జిల్లా కార్యదర్శి కన్నన్ మాట్లాడారు. సామాజిక సాంప్రదాయ కళగా ఉన్న డప్పు పట్ల పాలకులు నేటికీ వివక్ష పూరితమైన వైఖరితోనే వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం పూర్తి అయినా నేటికీ డప్పు పెన్షన్ ఆన్‌లైన్ విడుదల చేయలేదని, వెంటనే విడుదల చేయాలని కోరారు. డప్పు పెన్షన్ వయసును 45 సంవత్సరాలకు తగ్గించడంతో పాటు, పెన్షన్ రూ.7 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. పాలకుల వివక్ష కారణంగా 2013 దాకా డప్పు కళకు గుర్తింపు దక్కలేదని, పోరాడి సాధించిన గుర్తింపు నేటికీ గ్రామీణ స్థాయిలో ఉన్న వందలాది కళాకారులకు దక్కలేదని పేర్కొన్నారు. అనంతరం కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి క్రాంతి బాబు, ఉపాధ్యక్షులు తిరుపాల్, రాష్ట్ర నాయకులు ఎం. సుబ్బన్న, విజయమ్మ, రమణ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన డప్పు కళాకారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌బాబు

వెనిజులా అధ్యక్షుడు మదురో అక్రమ నిర్బంధంపై నిరసన



నిరసన తెలుపుతున్న సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : దక్షిణ అమెరికాలోని వెనిజులాపై అమెరికా వైమానిక దురాక్రమణ దాడులకు పాల్పడి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌లను అత్యంత దుర్మార్గ, చట్టవిరుద్ధ పద్ధతుల్లో కిడ్నాప్ చేయడాన్ని ఖండిస్తూ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యాన ఆదివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ విశాఖ, విజయనగరం జిల్లాల ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆ దేశ ప్రజలచే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన దేశాధ్యక్షుడిపై, ఆయన కుటుంబంపై ఇలాంటి చర్యలకు పూనుకోవడం అంతర్జాతీయ చట్టాలకు, మానవ హక్కులకు, ఐక్యరాజ్య సమితి నియమ, నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. చమురు, బంగారం, వజ్రాలు వంటి సహజ వనరులపై ఆధిపత్యం కోసం ఒక దేశాధినేతను అరెస్టు చేయడం ఆధునిక వలసవాద దురహంకారానికి ప్రతిరూపమన్నారు. ఇవి అధ్యక్షుడు మదురోపై జరిగిన వ్యక్తిగత దాడులు మాత్రమే కాదని, ఇవి మొత్తం వెనిజులా ప్రజలపై, వారి స్వాతంత్ర్యంపై హక్కులపై జరిగిన దాడులని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు వెనిజులా ప్రజల పోరాట సంకల్పాన్ని బలహీనపరచలేవని స్పష్టం చేశారు. వెనిజులా అంతర్గత వ్యవహారాల్లో జోక్యాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఒడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.లక్ష్మి, పలు సంఘాల ప్రతినిధులు కె.పద్మ, వి.రాజేంద్రప్రసాద్, కిషోర్, వై.నూకరాజు, బి.రామకృష్ణ, ఈసర లక్ష్మి, పి.లక్ష్మి పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న కాశీ విశ్వేశ్వరరావు కుటుంబం

శ్రీలక్ష్మీ నరసింహా స్వామి, తిరుమల శ్రీవారి ట్రస్టులకు భారీ విరాళం

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : ప్రముఖ కాంట్రాక్టర్, వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు ఏ.కాశీ విశ్వేశ్వరరావు రెండు ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాల్లోని సేవా ట్రస్టులకు భారీ విరాళాలను అందజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన ప్రాణదాన ట్రస్టుకు 10 లక్షల నూట పదహారు రూపాయలు విరాళంగా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా తిరుమలలో అదనపు కార్యనిర్వాహణాధికారి వెంకయ్య చౌదరికి స్వయంగా అందజేశారు. విశాఖపట్నంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీవరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అన్నదాన పథకానికి లక్ష నూట పదహారు రూపాయలు విరాళం ఇచ్చారు. అన్నదానానికి, ప్రాణదానానికి ప్రాధాన్యతనిస్తూ వారు చేసిన ఈ సహాయం ఎందరికో ఆదర్శమని పలువురు పేర్కొన్నారు.

ఆదివాసీలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : రోలుగుంట మండలం, ఛటర్జీపురం గ్రామానికి చెందిన ఆదివాసీలపైనా, వారికి అండగా నిలిచిన న్యాయవాది పిఎస్.అజయ్‌కుమార్‌పైనా పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బీహార్ రాష్ట్రం కరాకట్ నియోజకవర్గ పార్లమెంటు సభ్యుడు రాజా రామ్‌సింగ్ డిమాండ్ చేశారు. ఆదివాసీలపై అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ అనకాపల్లి న్యూ కాలనీ రోటరీ క్లబ్ ఆడిటోరియంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యాన ఆదివారం జరిగిన సభలో రాజా రామ్‌సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆదివాసీ కుటుంబాలకు సంఘీభావం తెలియజేశారు. ఆదివాసీలపై జరుగుతున్న అన్యాయాన్ని జాతీయ స్థాయి దృష్టికి తీసుకువెళ్లి, బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అమాయక ఆదివాసీ కుటుంబాలను, వారికి చట్టబద్ధమైన, రాజ్యాంగ మార్గాల ద్వారా సహాయం చేస్తున్న వారిని వేధించకూడదని ఆయన నొక్కి చెప్పారు. ఆదివాసీల సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాస్తానని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతున్న పిఎస్.అజయ్ కుమార్‌ను, మత్స్యకారుల కోసం, భూ నిర్వాసితుల కోసం పోరాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజును అన్యాయంగా అరెస్ట్ చేసి జైలుకు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మానవ హక్కుల వేదిక నాయకుడు వివిఎస్.కృష్ణ మాట్లాడుతూ జిల్లా అధికార, పోలీసు యంత్రాంగానికి వాస్తవాలు తెలిసినప్పటికీ ఇటువంటి కేసులు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. మాజీ ఐఎఎస్ అధికారి ఇఎఎస్.శర్మ పంపిన సంఘీభావ సందేశాన్ని సభలో చదివి వినిపించారు. అనంతరం ఛటర్జీపురం గ్రామానికి చెందిన ఆదివాసీలు బీహార్ ఎంపీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగత బంగారరావు, సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ నేత ఐఆర్.గంగాధర్, సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు, ఆలిండియా కిసాన్ మహాసభ ప్రతినిధి హరనాథ్, కేదారి దేవి,పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీహార్ ఎంపీ రాజా రామ్‌సింగ్, వేదికపై సిపిఎం నేత కోటేశ్వరరావు

హనీట్రాప్, ఫేక్ ట్రేడింగ్ పేరుతో మోసాలు

- నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : హనీట్రాప్ ద్వారా బాధితుడిని బ్లాక్‌మెయిల్ చేసి రూ.10.45 లక్షలు వసూలు చేసిన నిందితుడు రవిపాటి మధుబాబును విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం... విశాఖపట్నానికి చెందిన బాధితుడికి 2024 మేలో టెలిగ్రామ్ ద్వారా స్వాతి అనే మహిళ పరిచయమైంది. తనకు ట్రేడింగ్‌లో అపార అనుభవం ఉందని, పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని అతడ్ని నమ్మించింది. నిరంతరం చాటింగ్ చేస్తూ, అశ్లీల సందేశాలతో అతడిని తన బుట్టలో వేసుకుంది. నమ్మకం కలిగించేందుకు మొదట బాధితుని నుంచి రూ.6.38 లక్షలు జమ చేయించుకుని, తిరిగి రూ.2.28 లక్షలు లాభంగా పంపింది. ఇది నిజమైన ట్రేడింగ్ అని నమ్మిన బాధితుడు విడతల వారీగా భారీ మొత్తంలో నగదు చెల్లించాడు. డబ్బులు చేతికి అందాక స్వాతి అసలు రూపం బయటపెట్టింది. బాధితుడిపై పోలీస్ ఫిర్యాదు చేస్తానని, ఉద్యోగం పోగొడతానని బెదిరించడం మొదలుపెట్టింది. ఇంతలో ఆమె భర్తనంటూ పల్నాడు జిల్లాకు చెందిన రవిపాటి మధుబాబు రంగంలోకి దిగాడు. విశాఖపట్నం వచ్చి బాధితుడి ఇంటి పరిసరాలను ఫొటోలు తీసి, తల్లిదండ్రులను చంపుతామని భయభ్రాంతులకు గురిచేశాడు. వారి బెదిరింపులకు భయపడి బాధితుడు మొత్తం రూ.10.45 లక్షలతో పాటు ఒక ఖాళీ ప్రామిసరీ నోటును కూడా వారికి అప్పగించాడు. అనంతరం బాధితుడి ఫిర్యాదు మేరకు విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, తక్షణమే స్పందించి నిందితులను పట్టుకోవాలని ఆదేశించారు. సైబర్ క్రైమ్ పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడు పల్నాడు జిల్లా, ముప్పాళ్ల మండలానికి చెందిన రవిపాటి మధుబాబు (40)గా గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుడిపై బిఎన్ఎస్ ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులు, ముఖ్యంగా మహిళల పేరుతో వచ్చే పరిచయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. అశ్లీల చాటింగ్, అధిక లాభాల ఆశ చూపే ఆన్‌లైన్ ట్రేడింగ్ గ్రూపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎవరైనా మోసపోతే వెంటనే 1930 కాల్ సెంటర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

మహిళను కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి- అనకాపల్లి రూరల్ : శారదానదిలో దూకి ఆత్మహత్య చేసుకోబోతున్న మహిళను ఆదివారం అనకాపల్లి పట్టణ పోలీసులు కాపాడారు. వివరాలివి. అనకాపల్లి చింతావారి వీధికి చెందిన పల్లి నాగరత్నం అనే వృద్ధురాలు అనారోగ్య సమస్యలతో శారదానదిలో దూకి ఆత్మహత్యకు యత్నించింది. అదే సమయంలో అక్కడున్న పోలీసులు ఆమెను సురక్షితంగా రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. వృద్ధురాలిని కాపాడిన పోలీసు సిబ్బందిని టౌన్ సిఐ ప్రేమ్‌కుమార్ అభినందించారు.

అనిట్స్ 2కె మారథాన్

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అనిట్స్ కళాశాల ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయస్థాయి సాంకేతిక సమ్మేళనం, ప్రజ్ఞోత్సవ-2026 సందర్భంగా బాల కార్మిక నిర్మూలన అవగాహన కోసం 2కె మారథాన్‌ను ఆదివారం ఆర్‌కె.బీచ్‌లో నిర్వహించారు. అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ సామాజిక సంస్కృతి ప్రదర్శన (ఫ్లాష్ మాబ్) ద్వారా బాల కార్మికత్వం అనే సామాజిక సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని అనిల్ నీరుకొండ మెడికల్ డైరెక్టర్ కె.చెంచురెడ్డి పేర్కొన్నారు. సామాజిక సమస్యలపై ప్రజలను చైతన్యవంతులను చేయడంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు, వర్మ పాల్గొన్నారు.

నేటి నుంచి
పిఎస్ఎస్ ఉద్యోగుల రిలే దీక్షలు

ప్రజాశక్తి -ఆనందపురం : పిఎస్ఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు విజయవాడలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు పిఎస్ఎస్ ఉద్యోగుల యూనియన్ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు జి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్.నారాయణరావు తెలిపారు. ఈ దీక్షల సందర్భంగా రాష్ట్ర జెఎసి నిర్ణయం మేరకు ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు ఇఆర్‌పిలో లాగిన్ కావద్దని, ఎటువంటి లావాదేవీలూ నిర్వహించకూడదని పిలుపునిచ్చినట్లు వారు వెల్లడించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా డిపార్ట్‌మెంట్ అధికారులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, ఆప్కాబ్ అధికారులు, పిఎస్ఎస్ ఉద్యోగుల ఆందోళనకు సహకరించాలని యూనియన్ నాయకులు కోరారు. ఆందోళన కాలంలో ఉద్యోగులపై ఎలాంటి ప్రతికూల చర్యలూ తీసుకోకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగులందరూ ఐక్యంగా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

ప్రశాంతిపట్నాయక్‌కు సన్మానం

ప్రజాశక్తి -తగరపువలస : సంఘ సేవకులు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్‌ను కూచిపూడి నాట్య గురువు అరుణ సాయి ఆదివారం ఘనంగా సన్మానించారు. విజయ వెంకటేశ్వర స్వామి ఆలయంలోని అన్నమయ్య కళా వేదికలో ఆదివారం కూచిపూడి నృత్యాల ప్రదర్శనను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గం వైసిపి మహిళా అధ్యక్షులు డబ్బీర్ ప్రశాంత్ పట్నాయక్ హాజరయ్యారు. శిష్ట కరణం ఫౌండేషన్ చైర్మన్ మానాపురం సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చిన్నారుల కూచిపూడి నృత్యాలు అలరించాయి. అనంతరం అనాధ, వృద్ధాప్య ఆశ్రమాలకు, వికలాంగుల సంక్షేమానికి ఎంతో కాలం నుంచి తన సొంత నిధులతో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న డబ్బీరు ప్రశాంతి పట్నాయక్‌ను కూచిపూడి నాట్య గురువు అరుణ సాయి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి విశాఖ జిల్లా అధికార ప్రతినిధి బింగి హరికిరణ్‌రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం బోని రోడ్డులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ అధికారులు ఏర్పాటుచేశారు. 'బోని రోడ్డులో ట్రాన్స్‌ఫార్మర్ అపహరణ' శీర్షికతో ప్రజాశక్తి పత్రికలో ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. ఘటన జరిగిన ప్రాంతంలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఎఇ మండల అప్పలనాయుడు మాట్లాడుతూ, ట్రాన్స్‌ఫార్మర్‌పై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వెంటనే చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇటీవల దొంగలు ట్రాన్స్‌ఫార్మర్‌ను అపహరించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే రైతులు నేరుగా తమను సంప్రదించాలని, సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ఎఇ హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిరంతర విద్యుత్ సరఫరాకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని తెలిపారు.



బోని గ్రామంలో ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్

పిల్లల సెరిబ్రల్ నేత్ర సమస్యలపై అవగాహన



సివిఐపై అవగాహన కల్పిస్తున్న హాబిటేషన్ థెరపిస్ట్ ఆర్తి పకిరసామి

ప్రజాశక్తి - ఆరిలోవ : పిల్లల్లో దృష్టి సమస్యలకు ప్రధాన కారణమైన వాటిలో ఒకటైన సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ (సివిఐ)పై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి, రిహాబిలిటేషన్ థెరపిస్ట్ ఆర్తి పకిరసామి పేర్కొన్నారు. ఎల్‌వి.ప్రసాద్ వైద్యశాల జిఎంఆర్ వరలక్ష్మీ క్యాంపస్‌లో సెరిబ్రల్ నేత్ర సమస్యలపై తల్లిదండ్రులకు ఆదివారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ కంటి వ్యాధి సాధారణ నేత్ర వ్యాధుల మాదిరిగా కాకుండా, మెదడులోని దృశ్య సంబంధిత స్థానాలను దెబ్బతీయటం ద్వారా సంభవిస్తుందన్నారు. ఈ వ్యాధి సోకితే పిల్లల కళ్లు సాధారణంగానే ఉన్నట్టు కనిపించినప్పటికీ, వారికి దైనందిక జీవితంలో సరిగా చూడలేకపోవడం సమస్య ఎదురవుతుందని తెలిపారు. పుట్టుకకు ముందు, జనన సమయంలో గాని, అటుతరువాత మెదడు గాయం తదితర కారణాలు విజువల్ ఇంపెయిర్‌మెంట్ సమస్యకు కారణం కావచ్చన్నారు. శిక్షణ పొందిన పిడియాట్రిక్ నేత్ర వైద్యులు, న్యూరాలజిస్ట్, సివిఐ శిక్షణ పొందిన నిపుణులు మాత్రమే ఈ వ్యాధిని నిర్ధారించగలరని తెలిపారు. ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్సతో మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. సివిఐ ఉన్న పిల్లలు దృష్టి లోపాలను అధిగమించేందుకు ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాల సివిఐ రిసోర్స్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా రమణమూర్తి

ప్రజాశక్తి-మధురవాడ : గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు కాళ్ల రమణమూర్తి ఎన్నికయ్యారు. మధురవాడ శిల్పారామం జాతరలో సంఘ సమావేశం ఆదివారం నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కరణం రామ్మోహన్‌నాయుడు, వంటకుల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా అల్లు శంకరరావు, కోశాధికారిగా మడక ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీలుగా గంది నాయుడు, ముకల జగదీష్, యూత్ అధ్యక్షులుగా యడ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా చాలుమూరు శ్రీనివాసరావు, పెద్దింటి గోపాలరావు, చీకటి ధనుంజయనాయుడు, కింజరాపు సూర్యనారాయణ, మహిళా అధ్యక్షులుగా స్వర్ణలత ఎన్నికయ్యారు. అనంతరం సంఘ అధ్యక్షులు రమణమూర్తి మాట్లాడుతూ, ఏకగ్రీవంగా ఎన్నుకున్న వెలమ సంక్షేమ సంఘం కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మధురవాడలో వెలమ సంక్షమ సంఘం భవనం నిర్మాణం కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. మన కుటుంబ సభ్యులకు ఏ సహాయమైనా ముందుంటానని హామీ ఇచ్చారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న వెలమ నూతన కార్యవర్గ సభ్యులు

శ్రీబాసరలో మేకర్స్ స్పేస్ ల్యాబ్ ఇన్నోవేషన్ హబ్



మేకర్స్ స్పేస్ ల్యాబ్ హబ్‌ను ప్రారంభిస్తున్న అతిథులు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక శ్రీ బాసర ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రాంగణంలో మేకర్స్ స్పేస్ ల్యాబ్ ఇన్నోవేషన్ హబ్ ఘనంగా ప్రారంభమైంది. శ్రీ బాసర సంస్థ చైర్మన్ పూడి రమేష్, ఆంధ్రా యూనివర్సిటీ రెక్టార్ పులిపాటి కింగ్, ఎంఎంటిసిసి డైరెక్టర్ కిలారి ఈశ్వర్ కుమార్, ఏపి ప్రైవేట్ డిగ్రీ కాలేజీల అసోసియేషన్ ప్రెసిడెంట్ జె.రమణాజీ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రోబోటిక్ సైంటిస్ట్ డాక్టర్ సూరెడ్డి పడాల మేకర్స్ స్పేస్ ల్యాబ్ ముఖ్య ఉద్దేశాలను వివరించారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మకత, శాస్త్ర సాంకేతిక అవగాహన పెంపొందించడమే ఈ ల్యాబ్ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో 3డి పెన్, 3డి ప్రింటింగ్, ఆర్డినో డివైసెస్, ఫైర్ సెన్సర్లు తదితర 25 రకాల వినూత్న ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. నేటి తరానికి అవసరమైన నైపుణ్యాలను అనుభవపూర్వకంగా నేర్పించి యువ శాస్త్రవేత్తలను సమాజానికి అందించాలనే సంకల్పంతో తెలుగు రాష్ట్రాల్లోనే మొదటి మేకర్స్ స్పేస్ ల్యాబ్‌ను ఏర్పాటుచేసినట్లు చైర్మన్ పూడి రమేష్ తెలిపారు. చిన్నారులు తయారుచేసిన ప్రాజెక్టులను ఆంధ్రా యూనివర్సిటీ రెక్టార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రేఖ, డీన్ మజ్జి భాస్కరరావు, హెచ్ఎం కేశవ్, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కారు బోల్తా పడి ఒకరు మృతి

ప్రజాశక్తి- పద్మనాభం : అనంత పద్మనాభం దర్శనం పూర్తిచేసుకుని కిందికి వస్తున్న కారు ఘాట్ రోడ్డులో మలుపు వద్ద అదుపుతప్పి పక్కనే ఉన్న జీడి తోటలోకి దూసుకుపోయింది. కారులో ప్రయాణిస్తున్న ఏడుగురిలో నర్సీపట్నానికి చెందిన జి.ప్రసాదు (31) మృతిచెందారు. నర్సీపట్నం, రామారావు పేటకు చెందిన ఏడుగురు కారులో దర్శనానికి వచ్చి, తిరిగి వెళ్తున్న క్రమంలో ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదంలో పారి కిరణ్ (27), పారి హరిహరణ్ (9), పారి అనూష (27), పారి సుప్రియ (27), పారి ఆదిత్య (33), పారి సమన్వయం (6) స్వల్ప గాయాలపాలయ్యారు. పద్మనాభం సిఐ సి హెచ్.శ్రీధర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. గాయపడిన వారిని విజయనగరం మహరాజా హాస్పిటల్‌కు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎస్‌బిటి హోటల్‌లో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక ఎస్‌బిటి హోటల్‌లో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... శ్రీనగర్‌కు చెందిన ముదునూరు మోహనరాజు (40) నేవల్ డాక్‌యార్డులో కాంట్రాక్టు పనులు చేస్తుండేవాడు. గత కొంతకాలం క్రితం షేర్స్‌లో డబ్బులు పెట్టి రూ.40 లక్షల వరకు పోగొట్టుకున్నాడు. ఇంట్లో ఉన్న బంగారాన్ని అమ్మి అప్పులు తీర్చారు. ఇవన్నీ మనసులో పెట్టుకొని మానసికంగా బాధపడుతూ ఎస్‌బిటి హోటల్లో శనివారం రాత్రి రూము తీసుకున్నారు. రాత్రి 1:00 సమయంలో ఉరేసుకున్నారు. ఈయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

28 కోళ్లు స్వాధీనం

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం పోలీస్‌స్టేషన్ పరిధి గారిపేట గ్రామంలో డిసెంబర్ 27-28 మధ్య చోటు చేసుకున్న నాటు కోళ్ల దొంగతనాన్ని పోలీసులు ఛేదించారు. క్రైమ్ నెంబర్ 303/2025 కింద నమోదైన ఈ కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకొని, దొంగిలించిన 28 నాటు కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. గంభీరం గ్రామానికి చెందిన ఎస్‌కె.మస్తాన్ బోయపాలెం గ్రామంలో మటన్ దుకాణం నడుపుతూ, గారిపేటలో కోళ్లు పెంచుతున్నారు. డిసెంబర్ 27వ తేదీ సాయంత్రం తన పొలాన్ని మూసి ఇంటికి వెళ్లిపోయాడు. తర్వాత వాచ్‌మన్ ఫోన్ చేసి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి కోళ్లను దొంగిలించారని సమాచారం అందించాడు. దీంతో మస్తాన్ వెళ్లి పరిశీలించగా 28 నాటు కోళ్లు చోరీకి గురైనట్లు గుర్తించి ఆనందపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్రైమ్ ఎస్ఐ ఎస్‌కె.షరీఫ్ దర్యాప్తు చేసి నిందితుడు ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ మండలం గోలముడి గ్రామానికి చెందిన కావటి నాగేశ్వరరావు (41) గా గుర్తించారు. అతని నుంచి దొంగిలించిన కోళ్లను స్వాధీనం చేసుకున్నారు.

గంజాయితో ఇద్దరు నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట గ్రామ శివారున చెరుకు కాటా వద్ద ఆదివారం ఒడిశా నుంచి గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు బుచ్చయ్య పేట ఎస్ఐ ఎ. శ్రీనివాసరావు తెలిపారు. అనకాపల్లి గవరపాలేనికి చెందిన ఇద్దరు వ్యక్తుల నుంచి మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించారన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలో తిమ్మరి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి పోతురాజు (45) ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. కూలి పని కోసం గత నెల 26న నక్కపల్లి సమీపంలో గల వంగలి వద్ద సరుగుడు చెట్లు కొట్టడానికి వెళ్లి, పోతురాజు, ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగాపోడవరం బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ వద్ద లారస్ కంపెనీకి చెందిన బస్సు, ఢీకొంది. ఈ ప్రమాదంలో పోతురాజు రెండు కాళ్లపై నుండి బస్సు వెళ్లిపోవడంతో విశాఖ కెజిహెచ్‌లో వైద్యానికి చేర్చగా, చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఇంటి యజమాని మతి చెందడంతో కుటుంబీకులు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు. మృతునికి అంధురాలైన తల్లి, భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

సారా తయారీ స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి-నర్సీపట్నం రూరల్: మండలంలోని ఓ.ఎల్.పురం, గడబపాలెం గ్రామ శివారులో నాటు సారా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. డీఎస్పీ పి.శ్రీనివాసరావు, రూరల్ సిఐ రేవతమ్మ ఆధ్వర్యంలో నర్సీపట్నం రూరల్ ఎస్సై పి.రాజారావు ఆదివారం తన సిబ్బందితో సారా తయారీకి ఉపయోగించే 3200 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేశారు.

కాఫీ విత్ 'ఉండవల్లి'

ప్రజాశక్తి-సీతమ్మధార : వైజాగ్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పౌర గ్రంథాలయంలో కాఫీ విత్ ఉండవల్లి అరుణ్ కుమార్ కార్యక్రమం నిర్వహించారు. పలువురు బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ తన రాజకీయ ప్రస్థానం, రాజకీయ అనుభవాలు, ప్రముఖులతో పరిచయాలు వివరించారు. గత 12 సంవత్సరాల నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్నానని, తాజా రాజకీయాలకు తాను సరిపోనని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. హిందుత్వం మతం కాదని సనాతన ధర్మమని, ఎప్పటికీ నిత్యనూతనమని పేర్కొన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుతో తన అనుభవాలు, ఆయన రాజకీయ చాతుర్యం గురించి వివరించారు. ఎంపీగా ద్రోణంరాజు సత్యనారాయణ ఢిల్లీలో అందరికీ అందుబాటులో ఉండేవారని తెలిపారు. ద్రోణంరాజు కులమతాలకతీతంగా ఎంతోమందికి రాజకీయ భిక్ష ప్రసాదించారన్నారు. ఈ కార్యక్రమంలో ద్రోణంరాజు శ్రీవాత్సవ, టిఎస్ఆర్ ప్రసాద్, చెరువు రామకోటయ్య, వేదుల హనుమంతరావు, కాశీ నరసింహం, కావూరి చరణ్ కుమార్, శ్రీరంగం దివాకర్, శంకర్ నీలు, నందూరి సుబ్రహ్మణ్యం, కేశ ప్రగడ నరసింహమూర్తి, టిఎస్కె.అరుణ్‌కుమార్, రాచకొండ దశరథ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

విదసం 2026 ప్రణాళిక విడుదల

ప్రజాశక్తి-సీతమ్మధార : విదసం 2026 ప్రణాళికను విశాఖ అంబేద్కర్ భవన్‌లో ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విదసం సలహాదారు, హైకోర్టు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని ఉల్లంఘించి, ప్రజా సంక్షమంలో పాలకుల వైఫల్యాలే విదసం 2026 పోరాట లక్ష్యం అని తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతోందన్నారు. నేడు రాజ్యాంగ రక్షణ తక్షణ కర్తవ్యం అని చెప్పారు. అణగారిన వర్గాల గొంతుకే విదసం స్వరం అని, గత ఏడాది కాలంలో రాష్ట్రంలో ఏమూల దళితులు ఆపదలో ఉన్నా రాజీలేని పోరాటం చేసినట్లు తెలిపారు. విదసం కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు మాట్లాడుతూ, ప్రణాళిక 10 లక్ష్యాలు వెల్లడించారు. రాజ్యాంగ రక్షణ, మనువాదం, మతతత్వం, కులతత్వాన్ని వ్యతిరేకించడం, ప్రభుత్వం రంగ సంస్థల రక్షణ - రిజర్వేషన్ల పరిరక్షణ, అణగారిన వర్గాల గొంతుకై నినదించడం, అతిపెంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భావజాల పునాదిగా రాజ్యాధికారం వైపే విదసం పయనిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సలహాదారు ప్రొఫెసర్ కోటి జాన్, అబ్దుల్ సలీం, సోడదాసి సుధాకర్, జాజి ఓంకార్, బూల భాస్కరరావు, గుడివాడ ప్రసాద్ పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి- వేపగుంట : సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వి.శ్రీనివాస్, జస్టిస్ ఎ.హరిహరనాథ శర్మ, జస్టిస్ జ్యోతిర్మయి దంపతులు, పార్లమెంటరీ కమిటీ సభ్యులు వేర్వేరుగా దర్శించుకున్నారు. వారికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత, సహాయ కార్యనిర్వహణాధికారి వాడ్రేవు రమణమూర్తి, పర్యవేక్షణాధికారి బి.సత్యశ్రీనివాస్ సాదర స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు, వేద పండితులు నాదస్వర మేళతాళాల నడుమ, వేదమంత్రోచ్ఛారణలతో వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయ ప్రవేశం చేయించారు. అనంతరం వారంతా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం గర్భాలయంలోని శ్రీ వరాహలక్ష్మ నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి విశిష్టతను వారికి వివరించారు. ఆలయ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో వారిని సత్కరించారు. స్వామివారి ప్రసాదాలను, చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. అప్పన్నను దర్శించుకున్న పార్లమెంట్ కమిటీ సభ్యుల్లో భరత్ భాయ్ సుతారియా దంపతులు, యోర్సుమన్ సింగ్ దంపతులు, డాక్టర్ కె.లక్ష్మణ్ దంపతులు, నరహరి అమీన్, ఖజేర్ ముము సిడి, బలభద్ర మాఝీ, దామోదర్ అగర్వాల్, దీపక్ శిష్ పార్కెర్, కాపిల్ జీ ఠాకూర్, సుభాషిష్ ఖుంటి, కౌశలేంద్ర కుమార్, సుదామ ప్రసాద్, ఉమ్మేద్ రామ్ బెనివాల్ పాల్గొన్నారు.

జాతరలో అలరించిన నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి-మధురవాడ : శిల్పారామం జాతరలో వారంతపు కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం శ్రీ సిద్ధియోంద్ర యోగి నృత్యాలయం చిన్నారులు కూచిపూడి, జానపద నృత్యాలను ప్రదర్శించారు. గననాయక, మహాగణపతిం, మూషికవాహన, వేయినామాలవాడు, బంగారుహారాలు, ప్రాణావాలయం, ఐగిరినందిని, ఓంకారవాణి, కోతలారే తదితర గేయాలకు చిన్నారులు సుమధా, మోహ, ఆశ్రిత, జస్విత, ఆశ్రిత, లలిత, లక్ష్మి, త్రివేణి, సౌమ్య నృత్య ప్రదర్శనలిచ్చారు. ఈ గేయాలకు మోహనలక్ష్మ దర్శకత్వం వహించారు.ఈ కార్యక్రమాన్ని పరిపాలనాధికారి రమేష్‌రెడ్డి పర్యవేక్షించారు.

ఎంకె సీతారామయ్య జీవితం మార్గదర్శనం

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహం

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : నేటి తరం న్యాయవాదులకు ఎకె.సీతారామయ్య ఓ మార్గదర్శి అని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పిఎస్.నరసింహ అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాది కీర్తిశేషులు ఎంకె.సీతారామయ్య చిత్రపటాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పిఎస్.నరసింహ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, పనిలో నిబద్ధత, రాజీలేని పోరాటం, సామాజిక సేవ లక్షణాలను పుణికి పుచ్చుకున్న ఎంకెఎస్ నేటి తరానికి ఓ నిఘంటువు అని చెప్పారు. 200 మందికి పైగా జూనియర్లు కలిగిన న్యాయవాది అన్నారు. వృత్తిలో సవాళ్లను ఎదుర్కొంటూ, తనను నమ్ముకున్న వారికి సహాయం అందిస్తూ ముందుకు సాగిన వ్యక్తిగా కొనియాడారు. కుటుంబంపై చిన్న చూపు లేకుండా పిల్లలందరినీ ఉన్నత చదువులు చదివించి ఎంకె.వెంకటేష్, ఎంకె.శ్రీనివాసులను న్యాయవాదులుగా తయారుచేసి సమాజానికి అందించినట్లు చెప్పారు. ఎదుటివారిని గౌరవిస్తూ వృత్తిలో వైషమ్యాలు లేకుండా గడిపిన ఎంకెఎస్ జ్ఞాపకాలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయన్నారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయి మాట్లాడుతూ, న్యాయమూర్తి ఎదుట ఎలా ప్రవర్తించాలి, ఎలా ప్రవర్తించకూడదు అన్నా విషయాలను ఎంకెస్ ద్వారా ఎన్నో నేర్చుకున్నానని చెప్పారు. వినయం, మాట తీరు, ఎదుటివారి పట్ల గౌరవం, సేవాభావం కలిగిన వ్యక్తి ఎంకెఎస్ అని తెలిపారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, రవి చీమలపాటి, వి.శ్రీనివాస్, పి.వెంకటజ్యోతిర్మయి, వి.వెంకట గోపాలకృష్ణారావు, అవధానం హరిహరనాథశర్మ, గేదెల తుహిన్ కుమార్, విఆర్‌కె.కృపాసాగర్, విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు, ఎంకెఎస్ కుమారుడు విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎంకె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఫొటో ఆవిష్కరణ సభలో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహం

'సన్‌రైజ్'లో ఎన్‌టిఆర్ వైద్య సేవ



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా, డాక్టర్ టి.తిరుపతి

ప్రజాశక్తి-గాజువాక : పాత గాజువాకలోని సన్‌రైజ్ చిల్డ్రన్ హాస్పిటల్‌లో ఎన్‌టిఆర్ వైద్య సేవను స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో సన్‌రైజ్ చిల్డ్రన్ ఆసుపత్రి చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ఇకపై చిన్నారులకు అవసరమైన అత్యవసర, ప్రత్యేక వైద్య సేవలు క్యాష్‌లెస్ విధానంలో అందుబాటులోకి రావడం ప్రజలకు గొప్ప ఊరటనిస్తుందన్నారు.

సన్‌రైజ్ చిల్డ్రన్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ టి.తిరుపతి, ప్రముఖ శిశు వైద్య నిపుణులు డాక్టర్ గణేష్ శంకు మాట్లాడుతూ, గడిచిన పదేళ్లుగా అనేక క్లిష్టమైన కేసులను పరిష్కరించామని తెలిపారు. హాస్పిటల్‌లో 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలను సమర్థవంతంగా అమలుచేస్తూ, చిన్నారులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే ఆసుపత్రి లక్ష్యమని వివరించారు. ఎన్‌టిఆర్ వైద్య సేవ ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం పూర్తి క్యాష్‌లెస్ విధానంలో అందించడానికి ఆసుపత్రి పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సన్‌రైజ్ చిల్డ్రన్ ఆసుపత్రిలో ఎన్‌టిఆర్ వైద్య సేవల ప్రారంభం గాజువాక, పరిసర ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్య భద్రతను కల్పించనుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి- వేపగుంట, పెందుర్తి : నగరంలో పెరుగుతున్న రహదారి ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గోపాలపట్నం ట్రాఫిక్ సిఐ కోరారు. ట్రాఫిక్ నిబంధనలపై సుజాతనగర్‌లో ఆదివారం వాహనదారులకు సిఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అతివేగం, అజాగ్రత్త వల్ల అమాయకుల ప్రాణాలు బలి అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు, వెనుక కూర్చున్న వ్యక్తి తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, వాహనం నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని, మద్యం తాగి వాహనం నడపరాదని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, సూచిక బోర్డులను గమనిస్తూ ప్రయాణించడం వల్ల 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు. బిఆర్‌టిఎస్ మధ్య రోడ్లలో ద్విచక్రవాహనాలు, ఆటోలు, భారీ వాహనాలకు ప్రవేశం లేదన్నారు. అనంతరం నిబంధనలు పాటించని పలువురు వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. సరైన పత్రాలు లేకుండా, హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వారికి జరిమానాలు విధిస్తూనే, నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెందుర్తి 'వెంకటాద్రి'లో సుదర్శన హోమం

ప్రజాశక్తి- పెందుర్తి : పెందుర్తిలోని వెంకటాద్రి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సుదర్శన హోమాన్ని ఇఒ. నీలిమ, ప్రధాన అర్చకులు రామానుజన్ ఆధ్వర్యాన వైభవంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు దంపతులు హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, నాయకులు ముదునూరి రాజా సుధాకర్, అయితే సింహచలం సేనాపతి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కురసాల కన్నబాబును కలిసిన దొడ్డి కిరణ్

ప్రజాశక్తి -గోపాలపట్నం : నూతన సంవత్సరం సందర్భంగా విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల వైసిపి ఇన్‌ఛార్జి కురసాల కన్నబాబును వైసిపి రాష్ట్ర కార్యదర్శి గండి రవి, యూత్ వింగ్ విశాఖ జిల్లా జనరల్ సెక్రటరీ దొడ్డి కిరణ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కన్నబాబును సత్కరించారు. ఈ కార్యక్రమంలో లెక్కల శ్రీను, సిరపరపు వాసు, యడ్ల నాయుడు, కరక రాము, గురి శ్రీను, అంగటి శంకర్, కె.త్రినాథ్, సైదు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయంశక్తితో ఎదగాలి

ప్రజాశక్తి-ఆనందపురం : మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని శ్రీ సత్యసాయి సేవా సంస్థల విశాఖ జిల్లా అధ్యక్షులు పిఆర్ఎస్ఎన్.నాయుడు ఆకాంక్షించారు. గొట్టిపల్లి శ్రీ సత్యసాయి ఆదర్శ గ్రామంలో 45 రోజుల టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న 50 మంది మహిళలకు ఆదివారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిక్షణ పొందిన మహిళలు ఇతరులకు నైపుణ్యాలు నేర్పాలని సూచించారు. రాష్ట్ర మహిళా స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జ్ బి.అమ్మాజీ మహిళలు సేవా కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. ఈ సందర్భంగా ప్రేమతరువు కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. భజన మండలికి కుట్టుమిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ సిటీ సమితి కన్వీనర్ సాయికుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌ఛార్జి సత్యనారాయణ, మహిళా ఇన్‌ఛార్జి అపర్ణ, జోన్ కో-ఆర్డినేటర్ ఎంవిఎస్.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కామెడీ షో

ప్రజాశక్తి-సీతమ్మధార : ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ ప్రతి నెలా నిర్వహించే వినోదాల విందులో భాగంగా ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఆదివారం నిర్వహించిన కామెడీ షో అలరించింది. ఎవి సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ప్రకాష్, రాగన్ నాయుడు, సూర్య మల్రావు, పుష్పమి, బోను నరసింహారావు, నక్షత్ర కామెడీ స్కిట్లను ప్రదర్శించారు. ముందుగా ధన్వి కళా నిలయం పెందుర్తి గురువు అరుణా స్వరూప్ శిష్యులు ఆరాధ్య, యదిత, సుప్రియ, నివేదిత, ప్రణవి, భవిజ్ఞ, కిరణ్మయి శాస్త్రీయ నాట్య ప్రదర్శనలిచ్చారు. అనంతరం 40రోజుల్లో తమిళం, ఇంటర్వ్యూ, కారు దొంగ, డాక్టర్-పేషెంట్, కాంట్రాక్టు, ఆఫీస్ ఇన్‌స్పెక్షన్, బార్బర్ షాప్, ఏది బరువు, నాన్న-పేపర్ తదితర స్కిట్లు ప్రదర్శించి నవ్వులు పూయించారు. కళాకారులకు అతిథులు తిలక్ పట్నాయక్, శివ కుమార్, సన్‌మూర్తి, బి.నాగరాజారావు ద్వారా బహుమతులు, జ్ఞాపికలను అందించారు.

జాతీయ వాలీబాల్ పోటీలకు కల్యాణ్ కుమార్



ప్రజాశక్తి-పెందుర్తి : పెందుర్తి మండలం గుర్రంపాలెం గ్రామానికి చెందిన క్రీడాకారుడు ఇందూరు కల్యాణ్ కుమార్, జాతీయ సీనియర్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఈ నెల 4వ తేదీ నుంచి జరుగనున్న జాతీయ 72వ సీనియర్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ టీమ్‌లో అతను స్థానం సంపాదించారు. గతంలో నాలుగు సార్లు జాతీయ పోటీలలో కల్యాణ్ కుమార్ పాల్గొని పతకాలు సాధించారు.

స్టీల్‌ప్లాంట్ మిగులు భూములు నిర్వాసితులకివ్వాలి

ప్రజాశక్తి - గాజువాక : స్టీల్‌ప్లాంట్ మిగులు భూములను నిర్వాసితులకు ఇవ్వాలని కోరుతూ నిర్వాసితులు లంకా గ్రౌండ్ వద్ద ఆదివారం భిక్షటన చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాసితుల వంశీ, అప్పారావు మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్ నిర్మాణం కోసం భూములు ఇచ్చామని, దాన్ని ప్రైవేటీకరణ చేస్తే నిర్వాసితులకు రూ. 1 కోటి నష్టపరిహారం లేదా మిగులు భూములను నిర్వాసితులకు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. తమకు ఉద్యోగాలు లేక, తమ భూములు లేక ఏ విధంగా జీవించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పళ్లెలు పట్టుకొని భిక్షటన చేపట్టారు.

ఉత్సాహం.. ఉత్తేజం



థింసా నృత్యం చేస్తున్న కళాకారిణులు

ఆద్యంతం అలరించిన కళాకారుల ఆట, పాట

ప్రజాశక్తి - ప్రత్యేక ప్రతినిధి

సిఐటియు అఖిల భారత మహాసభ ముగింపు సందర్భంగా విశాఖ నగరంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో ప్రజానాట్య మండలి కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు, ఆలపించిన గేయాలు, పాడిన పాటలు సభికులను హత్తుకునేలా చేశాయి. 'సంపద సృష్టించేది శ్రమ జీవులే కదరా', 'చెమట చుక్కల మెరుపులతోనే లోకం వెలిగి.. ఏళ్లు గడిచినా ఏలికలు మారినా మారలేదు మన బతుకులు..' అంటూ పాడిన పాటలు ఆహూతులను ఆలోచింపజేశాయి. చెమటోడ్చి సంపదను సృష్టించిన కార్మికులు, శ్రమజీవులు, వ్యవసాయ కూలీలు ఎలా దోపిడీకి గురవుతున్నదీ కళాకారులు పాటల ద్వారా వివరించారు. కళాకారులు ఎన్‌వి రమణ అధ్వర్యంలో కళాకారులు పాడిన 'సిఐటియు కార్మిక శక్తి, దోపిడీ విధానాన్ని అంతం చేసి , మన బతుకులు మార్పు కొరకు వర్గ పోరు నడుపుతోంది' అనే పాట ఆద్యంతం ఆకట్టుకుంది. మన బతుకులు మారాలంటే వర్గ పోరాటాలు నిర్వహించాలని కళాకారులు తమ పాటల ద్వారా వివరించారు. మతోన్మాద శక్తులను ఎదురొడ్డి నిలుద్దాం.. దేశ స్వావలంబనకు దీక్షబూని సాగుదాం.. అన్ని తరగతుల కార్మికుల పోరాటాలకు సిఐటియు అండగా ఉంటుందని వివరించారు కళాకారులు.

పెద్దిరాజు రాసిన 'పని గంటలు పెంచినారు కార్మికుడా.. ఇది తగదంటూ నినదించు కార్మికుడా' అంటూ కళాకారులు పాడిన పాట అందరినీ ఆలోచింప జేసింది. ఉద్యోగ భద్రత లేని పరిస్థితులు, పని గంటల పెంపు, తదితర వివరాలను తెలిపేలా ప్రజానాట్య మండలి కళాకారులు గేయాలాపన చేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులను పాలకులు ఎలా అణగదొక్కుతున్నదీ వివరించారు. పని ఒత్తిడితో కార్మికులు మానసిక ఒత్తిడికి ఎలా గురవుతున్నదీ తెలియజేశారు. కనీస వేతనాలు అమలు చేయక పోవడంతో అరకొర వేతనాలతో బిడ్డల చదువులు సాఫీగా సాగడం లేదని కళ్లకు కట్టినట్లు వివరించారు. మనువాదుల పోకడలతో భారతదేశ ప్రతిష్ట ఎలా దిగజారుతున్నదీ, భారత మాత ఎలా విలపిస్తున్నదీ పాటల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు. దశరథ రాసిన 'భారతమాత కడుపు చిచ్చు రగులుతోంది రా ... మనువాదుల చెరలో చిక్కి విలపిస్తోంది రా' అంటూ పాడిన పాట సభికులను కదిలించింది. దేశ భక్తులారా ఐక్యంగా పోరాడి మనువాదుల చెర నుంచి భారత దేశాన్ని రక్షంచుకోవాలని స్పష్టంచేశారు కళాకారులు తమ పాటల ద్వారా. ప్రస్తుతం గద్దెనెక్కిన పాలకులు మనుషులను విడదీసి, విద్వేషం రగిలించి, మనువాద సంస్కృని విస్తరించాలని చూస్తున్నారని, దీన్ని దేశ భక్తులంతా ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. 'మాటల్లో స్వదేశీ, చేతల్లో విదేశీ, అదేమని అడిగితే. అడిగినోడు దేశ ద్రోహి' అంటూ కళాకారులు పాడిన పాట సభికులను ఉత్తేజితుల్ని చేసింది. 'తిండి పెట్టనోడు.. మన తిండిపై ఆంక్షలు విధిస్తున్నాడు.. భావాలను వ్యక్తపరిచే వారికి స్వేచ్ఛ లేకపోవడం, హిందూత్వ, ఉగ్రవాద ముద్ర ఎలా వేస్తున్నదీ.. వంటి పాలకుల విధానాలను ఎండగట్టారు. 'తెల్లోడినే తరిమేసిన వీర చరిత నీది' అంటూ పోరాటాల వారసత్వాన్ని ప్రస్తుత తరం ముందుంచే ప్రయత్నం చేశారు. శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదోయ్.. అని పేర్కొంటూ వాసు రాసిన 'నా చెమట చుక్కో .. నా చెమట చుక్కో.. ఎర్రాని ఎండల్లో నిగనిగలాడే.. అంటరాని వాడంటే అగ్గిలా మండే.. చేలల్లో నాటినా విత్తుల్లో.. మొలిచేటి మొక్కల్లో.. విరిసిన కంకుల్లో.. అంటూ పొలాల్లో పంట పండించే వ్యవసాయ కూలీల శ్రమను గుర్తుచేశారు కళాకారులు.

'సైరను కూతల్లో, కార్ఖానా యంత్రాల్లో... పరిశ్రమలు, ఫ్యాక్టరీల్లో కార్మికులు పడుతున్న కష్టాన్ని వివరించారు. సత్యవతి ఆధ్వర్యంలో కళాకారులు పాడిన 'ఎర్రజెండా నిన్ను నన్ను పిలుస్తోంది.. భారత మాత కన్నీళ్ళను తుడవమన్నది.. ప్రజాస్వామ్య రక్షణకై కదలమన్నది , త్యాగమన్న ధారబోసి నిలువమన్నది.. మతతత్వ పోకడలను పిడికిలి బిగించి, ప్రతిఘటించమన్నది, కార్మికులు, కర్షకులకు అండగా నిలవమన్నది' అంటూ సిఐటియు, ఎర్ర జెండా ప్రాధాన్యత, విశిష్టతను వివరించారు.

స్టీల్‌ప్లాంట్ కార్మికుడు లోకేష్ రాసి, పాడి వినిపించిన 'మండుతున్న సూర్యుడి లా.. మరుగుతున్న ఉక్కురా.. ఇది తెలుగు జాతి సాధించిన హక్కురా.. ఎగిసే సంద్రంలో వేడెక్కిన తనువురా.. శ్రమజీవుల చెమట చుక్కరా.. విశ్వ జాతి ఉక్కురా' అనే పాట.. ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని, ఐక్య పోరాటాల ద్వారా రక్షించుకుంటామని స్పష్టం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఇందు కోసం ఐక్య పోరాటాలే మార్గమని చెబుతూ.. పెద్ది రాజు అధ్వర్యంలో కళాకారులు పాడిన 'ఇది రగిలి పోయే ఉద్యమాల జ్వాల, ఇది తెల్ల దొరలనే తరిమేసిన నేల' పాట ఆలోచింప జేసింది. 'అదే అదే పతాక జైత్ర యాత్ర సాగుతుందిరా.. రణానికై నగారా మోగుతుందిరా' అన్న పాటకు సభికులు చప్పట్లు కొట్టి అభినందనలు తెలియజేశారు.



ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కళాకారుల ప్రదర్శన

భవిష్యత్ పోరాటాలకు..

మహాసభ స్ఫూర్తి నింపింది

బహిరంగ సభకు హాజరైన పలువురి మనోగతం

సిఐటియు అఖిల భారత మహాసభ ముగింపు సందర్భంగా ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వేదికగా ఆదివారం భారీ ఎత్తున జరిగిన బహిరంగ సభ ఎంతగానో స్ఫూర్తిని నింపిందని చెబుతున్నారు వివిధ రంగాల కార్మికులు. భవిష్యత్ పోరాటాలకు దిక్సూచిగా నిలిచిందని, ఐక్య పోరాటాల ఆవశ్యకతను చాటి చెప్పిందని పేర్కొంటున్నారు. ఈ మేరకు బహిరంగ సభకు హాజరైన పలువురు 'ప్రజాశక్తి' ఎదుట తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. వారి అభిప్రాయాలు...

- ప్రజాశక్తి, పత్యేక ప్రతినిధి

ఓ పండగలా ఉంది



సిఐటియు బహిరంగ సభ ఓ పెద్ద పండగలా అనిపించింది. ఇంతటి పెద్ద సభకు రావడం మరపురాని జ్ఞాపకంగా ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఉన్న హక్కులను కాపాడు కోవడం సవాల్‌గా మారింది. అయితే ఈ సభ ద్వారా హక్కులను సాధించుకోవచ్చన్న మరింత నమ్మకం, ధైర్యం కల్పించబడ్డాయి. పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకుంటాం.

- షేక్ హుస్సేన్, ఆశా కార్యకర్త, జగ్గారావు పేట, ఎన్‌టిఆర్ జిల్లా

ఉత్తేజం నింపిన సభ



ఈ జనం ఎర్రదండును పోలినట్లు ఉన్నారు. నాయకుల ప్రసంగాలు ముగిసినా ఇంకా పలు ప్రాంతాల నుంచి జనం వస్తున్నారు. ఇంతటి గొప్ప సభ, నాయకుల మాటలు ఎంతో నచ్చాయి.

- ఎం.కొండమ్మ, అంగన్వాడీ కార్యకర్త, రాజమండ్రి

తూటాల్లా.. మాటలు..



సభలో నాయకుల మాటలు.. కార్మికుల సమస్యలను పట్టించుకోని పాలకులకు తూటాల్లా ఉన్నాయి. సిఐటియు నాయకుల ఉపన్యాసాలు నాలాంటి వారిని ఆకట్టుకున్నాయి.

- పల్లా లీలావతి, విఒఎ, అడ్డతీగల, పోలవరం జిల్లా

ఉత్సాహంగా ఉంది



ఈ సభకు రావడం ఉత్సాహంగా అనిపించింది. ఇంత దూరం వచ్చామన్న బాధ లేదు. ఈ జనాన్ని చూసి ఆశ్చర్య పోయాను.

- ఎన్.దుర్గమ్మ, విఒఎ, అడ్డతీగల, పోలవరం జిల్లా

ఎర్ర సంద్రంలా ఉంది



ఈ సభ ఎర్ర సముద్రాన్ని పోలినట్టు ఉంది. ఇంతటి జనం నేనెప్పుడూ చూడలేదు. మా సమస్యలపై జరిగే సభలు, సమావేశాలకు వెళ్లేవాళ్లం. అయితే ఇంత గొప్ప సభ నేనెప్పుడూ చూడలేదు.

- ఎం.తిరుమల, నందిగామ, ఎన్‌టిఆర్ జిల్లా

గొప్ప సభ



నాయకులు మాట్లాడిన మాటలు ప్రభుత్వానికి చెమటలు పట్టేలా ఉన్నాయి. ఇంతటి గొప్ప సభను నేను ఎప్పుడూ చూడలేదు. ఎర్ర జెండా అండగా ఉన్నందున వేతనాలు కొద్దో గొప్పో పెంచుకోగలిగాం.

- పార ఎలకమ్మ, పారిశుధ్య కార్మికులు, జగ్గారావుపేట, ఎన్‌టిఆర్ జిల్లా

ఈ తరహా సభ ఎప్పుడూ చూడలేదు



స్వచ్ఛందంగా వచ్చిన ఇంతటి జనం.. ఇంతటి గొప్ప సభను నేను ఎప్పుడూ చూడలేదు. ఈ సభ ద్వారా మాకు ధైర్యం, హక్కులు సాధించుకోగలం అనే నమ్మకం మరింత పెరిగాయి.

- కె.బాపనమ్మ, విఒఎ, అడ్డతీగల, పోలవరం జిల్లా

నమ్మకంతోనే వచ్చాం



మాకున్న నమ్మకమే ఇక్కడకు రావాలని అనిపించింది. రూ.వెయ్యి జీతం నుంచి ఇప్పుడు రూ.21 వేలు వేతనం వస్తుంది. ఇందుకు కారణం సిఐటియు ఎర్రజెండా దన్నుగా ఉండడమే. ఇదొక్కటే ఇక్కడకు రప్పించింది.

- బి.ఎల్లమ్మ, పారిశుధ్య కార్మికులు, జివిఎంసి, విశాఖ

ప్రజాశక్తి
www.prajasakti.com
విశాఖపట్నం, అనకాపల్లి
సోమవారం 5
జనవరి 2026

ఎరుపెక్కిన విశాఖ

విశాఖ నగరం.. ఆదివారం ఎరుపెక్కింది. ఐదు రోజులుగా నగరంలోని ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న సిఐటియు అఖిల భారత మహాసభ ఆదివారంతో ముగిసిన నేపథ్యంలో తలపెట్టిన మహా ప్రదర్శన, బహిరంగ సభ ఎర్ర సముద్రాన్ని తలపించాయి, ప్రదర్శన అగ్రభాగాన సాగిన రెడ్ డ్రెస్ వాలంటీర్ల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశ నలుమూలల నుంచి ఆదివారం ఉదయానికే విశాఖకు చేరుకున్న కార్మిక వర్గంతో నగరంలో పండగ వాతావరణం నెలకొంది. ఎల్‌ఐసి డివిజన్ కార్యాలయం దరి అంబేద్కర్ విగ్రహం నుంచి మహా ప్రదర్శన ప్రారంభమై ఇందిర ప్రియదర్శిని స్టేడియం వరకూ సాగింది. అక్కడ జాతీయ నాయకులు చేసిన ప్రసంగాలు ఉత్తేజపరిచాయి.



బహిరంగ సభ వేదిక పై అభివాదం చేస్తున్న సిఐటియు జాతీయ నాయకులు

చలో విశాఖ


బస్సులో బహిరంగ సభకు వస్తున్న కార్మికులు



రైల్లో విశాఖ చేరుకున్న గుంటూరు జిల్లా బృందం



ప్రదర్శనగా వస్తున్న అనకాపల్లి జిల్లా నాయకులు, కార్మికులు



రైల్లో విశాఖ చేరుకున్న ప్రత్తిపాడు బృందం

తీన్‌మాన్ : డప్పు కొడుతున్న మహిళ




ప్రదర్శనతో ఆకట్టుకున్న పిఎన్ఎం కళాకారులు



సిఐటియు జెండాలతో స్వాగతం పలుకుతున్న చిన్నారులు



ప్రజాశక్తి ప్రచురించిన 'సిఐటియు మహాసభ' ప్రత్యేక సంచికను చూపుతున్న సిహెచ్.నర్సింగరావు


ర్యాలీలో సిఐటియు కేంద్ర నాయకత్వం


బహిరంగ సభకు హాజరైన జనం


మహాప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు


అబ్బురపరిచిన యువత విన్యాసాలు


ఎర్రజెండాతో బుడతడు



మహాప్రదర్శనకు స్వాగతం పలుకుతున్న బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

కదిలిన ఎర్రదండు




బహిరంగ సభకు విశాఖ తరలివచ్చిన అల్లూరి, గోదావరి జిల్లాల కార్మికులు

తీన్‌మార్ కొట్టు.. ఢిల్లీ అదిరేటట్టు


తీన్‌మాన్ వాయిస్తున్న కళాకారులు


సంప్రదాయ వాయిద్యాలను వాయిస్తూ ప్రదర్శన ఇస్తున్న గిరిజనులు


డప్పులతో మహా ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులు

రాజు కళా నైపుణ్యం

శ్రమ జీవన సౌందర్యానికి ప్రతీక



మహాసభ ప్రాంగణంలో రాజు ఏర్పాటుచేసిన సుత్తి, కొడవలి, యంత్రాల కళాకృతి

ప్రజాశక్తి-ప్రత్యేక ప్రతినిధి
అనంతలవట్టం ఆనందన్ నగర్

సిఐటియు అఖిలభారత మహాసభ సందర్భంగా వై.రాజు అనే కళాకారుడి నైపుణ్యం శ్రమ జీవన సౌందర్యానికి అద్దం పడుతోంది. ఐక్యత, విప్లవ స్ఫూర్తి కగిలించే విధంగా ఆయన కళాకృతులు దర్శనస్తున్నాయి. విశాఖలోని ఆర్కె బీచ్ రోడ్డులో అనంతలవట్టం ఆనానందన్ నగర్ (ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్)లో డిసెంబర్ 31 నుంచి జనవరి నాలుగో తేది వరకు మహాసభ జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రాంగణం లోపల సుత్తి, కొడవలి, చుక్క, నక్షత్రం కలగలిసిన కళాకృతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇది కార్మికుల శ్రమకు, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. సుత్తి పరిశ్రమల కార్మికుడి బలాన్ని సూచిస్తే, కొడవలి రైతు కష్టాన్ని గుర్తు చేస్తుంది. చుక్క, నక్షత్రం సాధారణ మనిషి ఆశలు - ఆకాంక్షలకు, సమానత్వంతో కూడిన భవిష్యత్తుకు దారి చూపుతున్నట్లుగా భావించవచ్చు. మొత్తంగా ఈ కళాకృతులు కార్మిక భావజాలాన్ని, శ్రమకు గౌరవం, సమాన హక్కుల ఆకాంక్షను కళాత్మకంగా వ్యక్తపరుస్తున్నాయి. ఈ కళాకృతుల వెనుక అభ్యుదయ, వామపక్ష భావజాలం కలిగిన ఓ వ్యక్తి ఉన్నారు. ఆయనే వై.రాజు. అందరూ బొమ్మన రాజుగా పిలిచే ఆయన కళాకృతులు మహాసభ ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ రకాల ఆకృతులు, రంగుల సమన్వయం, వెలుగుల వినియోగం ఇలా ప్రతి అంశంలోనూ ఆయన ఆలోచన కనిపించింది. స్టేజ్ డెకరేషన్ చూస్తే అది సాధారణ అలంకరణగా కాక, కార్మిక ఉద్యమ చరిత్రను, ఐక్యతను, ఆశలను ప్రతిబింబించే కళాఖండంలా అనిపించింది.

పగలు చూసినప్పుడూ, రాత్రి వెలుగుల్లో చూసినప్పుడూ ఆ వేదిక కొత్తగా మాట్లాడినట్టే ఉంది. ప్రతినిధులు, సందర్శకులు ఆగి చూస్తూ "ఇది ఎవరి ఆలోచన?" అని అడగడం రాజు అద్భుత నైపుణ్యానికి నిదర్శనం. తక్కువ సమయంలో, పరిమిత వనరులతో, అబ్బురపరిచే విధంగా ఆలోచించి అమలు చేయగలగడం ఆయన ప్రత్యేకత. నిజమైన నైపుణ్యం అంటే కేవలం చేతిపని కాదు, ఆలోచనకు ఆకారం ఇవ్వడం. ఈ మహాసభ జ్ఞాపకాలలో ఆయన సృష్టించిన దృశ్యాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి.

మహాసభల ప్రాంగణం ఒక సాంస్కృతిక అనుభూతిగా మారడానికి ప్రధాన కారణం రాజు సృజనాత్మకత. ఆయనకు స్టేజ్ డెకరేషన్ అంటే కేవలం వస్త్రాలు, ఫ్లెక్సీలు, లైట్లు అమర్చడం కాదు, ప్రతి ఆకృతిలో ఆయన ఆలోచన దాగి ఉంది. కార్మికుల చెమటను గుర్తు చేసే రంగులు, ఐక్యతను సూచించే వృత్తాకార నమూనాలు, పోరాట చరిత్రను గుర్తు చేసే చిహ్నాలు చూపరులను ఆలోచింపజేసేలా రూపుదిద్దుకున్నాయి. "చూడగానే అర్థమవ్వాలి" అనే తన ఆలోచనను ఆయన ప్రతి మూలలో అమలు చేశారు. వేదికను చూసినవారు కేవలం అబ్బురపోవడమే కాదు, ఆ డిజైన్ వెనుక ఉన్న భావాన్ని అనుభవించారు. సభకు వచ్చిన కార్మికుడు తనను తాను ఆ వేదికలో చూసుకున్నాడు. అదే రాజు సృజనాత్మకతలోని అసలైన విజయం. సాధారణ వస్తువులనే అసాధారణంగా మార్చగలగడం ఆయనకు అలవాటు. పరిమిత వనరులు ఉన్నా, ఆలోచనకు మాత్రం హద్దులు లేవు. రాత్రి వెలుగుల్లో వేదిక మరో రూపం దాల్చినప్పుడు, అది ఒక కళా ప్రదర్శనలా కనిపించింది. రాజు పని ఒక విషయాన్ని స్పష్టం చేసింది. సృజనాత్మకత అంటే కొత్తగా ఆలోచించడం మాత్రమే కాదు, ఆ ఆలోచనను ప్రజల హృదయాలకు చేరేలా చేయడం. ఆ మహాసభ వేదిక ఆయన కళాత్మక దృష్టికి నిలువెత్తు సాక్ష్యం.



కళాకృతులను తీర్చిదిద్దుతున్న రాజు

రాజు తీర్చిదిద్దిన శ్రామికుల చిహ్నం



మహాసభ ప్రాంగణంలోని మరో ఆకృతి

సుదూర ప్రాంతాల నుంచి విశాఖకు..

సిఐటియు మహాసభకు కదిలొచ్చిన కార్మిక లోకం



బస్సులో విశాఖకు చేరుకున్న విజయవాడ ముఠా వర్కర్స్ యూనియన్ కార్యకర్తలు

ప్రజాశక్తి - ప్రత్యేక ప్రతినిధి, విశాఖ
కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ

సిఐటియు 18వ అఖిల భారత మహాసభ ముగింపు సందర్భంగా విశాఖ నగరంలో ఆదివారం తలపెట్టిన మహా ప్రదర్శన, బహిరంగ సభకు రాష్ట్రంలోని సుదూర ప్రాంతాల నుంచి కార్మికులు భారీగా తరలివచ్చారు. కర్నూలు, విజయవాడ, గుంటూరు, నెల్లూరు వంటి దూరప్రాంతాల నుంచి ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసుకొని వారంతా విశాఖకు విచ్చేశారు. నగరానికి వచ్చిన బస్సులను ఆర్టీసీ కాంప్లెక్స్ చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు బహిరంగ సభ నిర్వహిస్తున్న ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం ప్రాంతంలో పార్కింగ్ చేశారు. ఉదయమే నగరానికి చేరుకున్న దూరప్రాంతాల కార్మికులు నగరంలోని ఆర్కె.బీచ్, రుషికొండ బీచ్, కైలాసగిరి సహా ప్రసిద్ధిగాంచిన పర్యాటక ప్రాంతాలకు వెళ్లి ఆనందంగా గడిపారు. బీచ్ రోడ్డుతో సహా నగరంలోని పలుచోట్ల సిఐటియు పతాకాలతో అలంకరించిన జంక్షన్లను, రోడ్లను చూసి ఎంతగానో ఉత్తేజం పొందారు. విజయవాడ నగరం నుంచి ముఠా కార్మికులు మూడు బస్సులలో వచ్చారు. మరో ఏడు బస్సులలో ఇతర రంగాల కార్మికులు నగరానికి విచ్చేశారు. ప్రత్యేకంగా మహిళా కార్మికులు ఒక బస్సులో రావడం విశేషం. కర్నూలు జిల్లా నుంచి నాలుగు బస్సులు వచ్చాయి. వీటిలో ఒక బస్సులో ప్రత్యేకంగా ప్రజానాట్యమండలి కళాకారులు తరలివచ్చి సందడి చేశారు. వారిని ఆనంద్ ముందుండి నడిపించారు. నగరంలోని మరికొన్ని చోట్ల కార్మికులతో వచ్చిన బస్సులను ముందుగా పార్క్ చేశారు. ఆ తర్వాత వాటన్నింటినీ బహిరంగ సభ నిర్వహిస్తున్న స్టేడియం ప్రాంతానికి తీసుకువెళ్లారు. సభ అనంతరం ఏ జిల్లాకు ఆ జిల్లా కార్మికులు వారి వారి ప్రాంతాలకు వెళ్లే విధంగా అందుబాటులో వాటిని ఉంచారు. కార్మికులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా అన్నిచోట్లా రెడ్ డ్రస్ వాలంటీర్లు ఉండి మార్గదర్శనం చేశారు. అలాగే రాయలసీమ జిల్లాలైన చిత్తూరు, కడప, కర్నూలు నుండి శనివారం మధ్యాహ్నం బయలుదేరిన వేలాదిమంది ప్రయాణికులు ఆదివారం ఉదయం వివిధ రైళ్లలో విశాఖకు చేరుకున్నారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, విజయవాడ జిల్లాల నుంచి బయలుదేరిన వారు ఆదివారం ఉదయానికి చేరుకున్నారు. తెలంగాణాతోపాటు తమిళనాడు, కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచీ కార్మికులు భారీగా చేరుకున్నారు. వారంతా రెడ్ డ్రెస్‌లు, ఎర్రజెండాలు చేబూని ర్యాలీగా నగరంలోకి ప్రవేశించారు.

స్వాగతం పలికిన ఎఐటియుసి నాయకులు

ఎల్ఐసి కార్యాలయ దరి అంబేద్కర్ విగ్రహం నుంచి బయలుదేరిన కార్మిక మహా ప్రదర్శనపై జగదాంబ జంక్షన్ వద్ద ఎఐటియుసి నాయకులు, కార్యకర్తలు పువ్వులు జల్లుతూ స్వాగతం పలికారు. సిఐటియు నాయకులతో కరచాలనం చేసి కార్మిక వర్గ పోరాటాలు వర్ధిల్లాలని, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు కొనసాగిద్దామని నినదించారు. ర్యాలీలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు రెడ్ సెల్యూట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ, రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.మన్మధరావు, జిఎస్‌జె.అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.



స్వాగతం పలుకుతున్న ఎఐటియుసి నాయకులు

కొణతాల పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు



ప్రేమసమాజంలో నిత్యావసరాలు ఇస్తున్న రాంకీ

ప్రజాశక్తి -కశింకోట : స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పరవాడ పాలెంలో వైద్యశిబిరం నిర్వహించారు. తేగాడ గ్రామంలో మాజీ సర్పంచ్ సిదిరెడ్డి సూర్యనారాయణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కొక్కరాపల్లి ప్రేమ సమాజానికి నిత్యావసర సరుకులను అందజేశారు. అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ ముఖ్య అతిథిగా పాల్గొని వీటిని అందజేశారు. ఆయా గ్రామాలలో కూటమి నాయకుల సమక్షంలో కేకు కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిని శ్రీనివాసరావు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి, బలిజి ముసిలినాయుడు, మళ్ల బాబు మాజీ సర్పంచ్‌లు బుదిరెడ్డి గంగయ్య కలగా సోమేశ్వరరావు, ఎంపిటిసి బుదిరెడ్డి నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నయనం శెట్టి రమణారావు, జెర్రిపోతుల నూకునాయుడు గొంతిని ఈశ్వరరావు. కూటమి నాయకులు పాల్గొన్నారు

76 యూనిట్ల రక్తం సేకరణ

ప్రజాశక్తి -అనకాపల్లి :స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో కళాశాల పూర్వ విద్యార్థి, వర్తక సంఘ సభ్యులు, ప్రస్తుత ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ జన్మ దినాన్ని పురస్కరించుకుని కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.కళాశాల పూర్వ విద్యార్థులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో 'మేము సైతం సమాజం కోసం' శ్రీ అభయాంజనేయ బ్లడ్ బ్యాంక్, అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్నికళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి జయ బాబు, కళాశాల గవర్నింగ్ బాడీ ప్రెసిడెంట్ శ్రీధరాల కృష్ణ పేర్రాజు, కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు ప్రారంభించారు. స్థానికులు, కళాశాల పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు పాల్గొని 76 యూనిట్ల రక్తాన్ని దానం చేశారని ప్రిన్సిపల్ జయబాబు తెలిపారు.రక్తదాతలను కళాశాల యాజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యులు కాండ్రేగుల రవీంద్రనాథ్, వాసిరెడ్డి బాలకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ టి. నిరంజన్ కుమార్, సూపరింటెండెంట్ పి అనురాధ, టీచింగ్, నాన్ టీచింగ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి అందజేత

ప్రజాశక్తి-అనకాపల్లి : పేదల ఆరోగ్యానికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఆసరాగా నిలుస్తుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కర్రి వెంకటసన్యాసినాయుడు (బాబి) అన్నారు. ఆదివారం మండలంలోని శంకరం, గొలగాం, వెంకుపాలెం గ్రామాల్లో గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక కష్టాల్లో ఉన్న పేద ప్రజల ఆరోగ్యానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా వైద్యసేవలను అందించడంతోపాటు అందులో కవర్‌కాని వ్యాధులకు సిఎం సహాయనిధి నుంచి సాయం అందజేస్తుందన్నారు. ఆ సందర్భంగా 15మంది లబ్ధిదారులకు రూ.5.18లక్షల విలువైన చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు


సాయం చెక్కు అందజేస్తున్న బాబి, తదితరులు

చీకటి రాంబాబు, తలారి కాశి నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ బత్తుల రమేష్, జెర్రిపోతుల రమణ, డిసిఎంఎస్ డైరెక్టర్ కరణం పవన్ కుమార్ పాల్గొన్నారు.

ముమ్మరంగా రబీ వరినాట్లు


కొన్నెంపూడి రబీ సాగు లో వరి నాట్లు వేస్తున్న మహిళలు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని పలు గ్రామాల్లో రబీ సాగులో భాగంగా ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారు. వారం రోజులుగా కొన్నెంపుడు, చిన్నప్పున్న పాలెం, వడ్డాది, కస్పా పొలాల్లో వరి నాట్లు వేస్తున్నారు. ట్రాక్టర్లతో దమ్ము చేసిన పొలాల్లో మహిళలు నాట్లు వేస్తున్నారు.

లోపూడి సచివాలయ భవన అద్దె చెల్లింపు

ప్రజాశక్తి- వడ్డాది : బుచ్చయ్య పేట మండలం లోపూడి సచివాలయాన్ని ఆదివారం తెరిచారు. ఇంటి అద్దె చెల్లించలేదని దాని యజమానికి శనివారం సచివాలయానికి తాళాలు వేసిన విషయం తెలిసిందే. దీనిపై ఆదివారం ప్రజాశక్తి దినపత్రికలో వెలువడిన కథనంలో పంచాయతీ కార్యదర్శి రామ్ రెడ్డి సర్పంచ్ బాబూరావు స్పందించి ఇంటి యజమాని సకల బాబూరావుకు రూ.30వేల ఇంటి అద్దె చెల్లించారు. దీంతో బాబూరావు ఆనందం వ్యక్తం చేశారు


అద్దె డబ్బులు ఇస్తున్న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి

ఆడారి తులసీరావుకు ఘనంగా నివాళి

ప్రజాశక్తి -యలమంచిలి టౌన్ : విశాఖ డెయిరీ పూర్వ చైర్మన్ ఆడారి తులసిరావు మూడవ వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఆడారి తులసిరావు సమాధి వద్ద ఆయన విగ్రహానికి కుటుంబ సభ్యులు, అభిమానులు, విశాఖ డెయిరీ సిబ్బంది హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు చేసిన సేవలను, విశాఖ డెయిరీ అభ్యున్నతికి చేసిన కృషిని స్మరించుకున్నారు. రైతుల పక్షపాతి ఆడారి తులసీరావు చిరస్మరణీయుడని కొని యాడారు అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, విశాఖపట్నం మేయర్ పీలా శ్రీనివాస రావు, విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్,


నివాళులర్పిస్తున్న విశాఖ మేయర్ పీలా, ఇతర నేతలు

యలమంచిలి మున్సిపల్ చైర్పన్ పిల్లా రమాకుమారి, స్థానిక కౌన్సిలర్లు, ఆడారి వెంకట్, దాడి రమేష్, ఒగి బోయిన చిరంజీవి, అభిమానులు పాల్గొన్నారు.

'భారతి'లో సంక్రాంతి సంబరాలు


చిన్నారులకు బోగి పండ్లు వేసి ఆశీర్వదిస్తున్న ఎంవి.రావు దంపతులు

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ టిబిసి పాయింట్ వద్ద ఉన్న భారతీ ఇంగ్లీషు మీడియం స్కూల్లో ఆదివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. స్కూలు అధినేత ఎంవి.రావు ఈ సంబరాలను ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని భోగి మంటలు, పొంగలి, బోగి పండ్లు, బొమ్మల కొలువులు, ఆటపాటలతో నృత్యాలు చేసి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేత ఎంవి.రావు మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరం విద్యార్థులకు అవగాహన కల్పించడంకోసం ఇటువంటి కార్యక్రమాలు ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అఖిలప్రియ, పెద్దలు ఎ.రమేష్‌బాబు, ఎస్.ఎ.రాజు, బి.చంద్రమౌళి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతిభను గుర్తించేందుకు టాలెంట్ టెస్టులు

ప్రజాశక్తి -అనకాపల్లి :విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్ లు ఎంతో ఉపయోగపడతాయని ఎఎంఎఎల్ కళాశాల కెమిస్ట్రీ విభాగాధిపతి కె. రామ్మోహన్రావు అన్నారు. ఆదివారం స్థానిక రెప్లికాన్ ఐఐటి నీట్ అకాడమీ పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రామ్మోహనరావుతోపాటు అధ్యాపకులు ఎంవి రామకృష్ణ, ఈ వి బిచంద్రశేఖర్, వి కామేష్, మాట్లాడారు. . పోటీ ప్రపంచంలో రాణించేందుకు విద్యార్థులకు ఇటువంటి టాలెంట్ టెస్టులు దోహదపడతాయని, వీటిల్లో ప్రతిభను చూపడం ద్వారా ఆత్మస్థైర్యాన్ని పెంపకోవచ్చన్నారు. విద్యార్థులు ఉత్తమ విద్యా బోధన అందించే విద్యాసంస్థలను ఎంచుకొని భవిష్యత్తుకు బంగారు బాట చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రెప్లీ కాన్ సంస్థ ఫౌండర్ డాక్టర్ డిపిఎన్ రామకృష్ణ, డైరెక్టర్ డి శివ నాయుడు, అధ్యాపకులు జీవీ రమణమూర్తి, వంశీ, కే పవన్, తేజస్విని, యం. రామకృష్ణ ,ఎం కృష్ణారావు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

ప్రజాశక్తి- వడ్డాది : బుచ్చయ్యపేట మండలం ఎల్‌బిపి అగ్రహారం పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం జీన్యూస్ తెలుగు ఆధ్వర్యంలోఉచిత శిబిరం నిర్వహించారు. విశాఖ నుంచి వైద్యనిపుణులు పాల్గొని, రోగులకు ఉచితంగా తనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు. అంకాలజీ, కార్డియాలజీ, ఆర్థో, ఆప్తమాలజీ, జనరల్ ఫిజీషియన్ వైద్యనిపుణులు పాల్గొనిరోగులకు అవగాహన కల్పించి ఉచితంగా పరీక్షలు చేశారు ఆపరేషన్లు అవసరమైన వారికి విశాఖలో ఉచితంగా నిర్వహిస్తామన్నారు.

కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, జడ్పిటిసి దొండా రాంబాబు, స్థానిక సర్పంచ్ మొల్లి.శ్రీను, ఎంపిటిసి ఎల్లపు జగ్గారావు టిడిపి మండల ఉపాధ్యక్షుడు సాయం శేషు, జీ న్యూస్ స్థానిక ప్రతినిధి జి.నగేష్ పాల్గొన్నారు.

ఎంవిఆర్ దాతృత్వం

ప్రజాశక్తి-అనకాపల్లి : వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యానికి గురైన సీనియర్ పాత్రికేయుడు బండారుపల్లి విజయ్‌కుమార్‌కు రూ.పది వేల ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు. ఫ్యూచర్స్ ఇండియా పత్రికలో విలేకరిగా పనిచేస్తున్న విజయకుమార్, తీవ్ర మధుమేహం కారణంగా రెండు కాళ్లకు ఇన్ఫెక్షన్ కావడంతో నడవలేని స్థితిలో మంచానికి పరిమితమయ్యాడు. జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఎపి యూనియన్ అనకాపల్లి జిల్లా నాయకులు ఎంవిఆర్‌ను కలిసి కుమార్ పరిస్థితిని వివరించగా, వెంటనే స్పందించి విజయకుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించారు.

వైద్యానికి రూ.పదివేల నగదు సాయం అందించారు. ఈ సందర్భంగా ఎంవిఆర్‌కు యూనియన్ నాయకులు దాడి వెంకట్రావు, వై.దేవుళ్ళ నాయుడు, శిలపరశెట్టి మాణిక్యం, అజయ్ ప్రసాద్, పొలమరిశెట్టి సత్యనారాయణ, బుద్ధ భూలోకనాయుడు, పద్మ మహేష్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


అనకాపల్లిలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - అనకాపల్లి : పట్టణంలోని ఎంజిహెచ్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. 1952 నుంచి ఇదే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా పాల్గొని, పూర్వ ఉపాధ్యాయులందరినీ ఘనంగా సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి తామంతా ఎల్లవేళలా కట్టుబడి వుందామని పిలుపునిచ్చారు. ప్రతి ఏడాది జనవరి నెలలో పూర్వ విద్యార్థులంతా క్రమం తప్పకుండా కలుసుకోవాలని, పాఠశాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో భాగమౌదామని నిర్ణయించారు. 50 ఏళ్ల క్రితం చదువుకున్న పాఠశాలలో పూర్వ విద్యార్థులంతా కుటుంబాలతో సహ హాజరై కలుసుకున్నారుఈ సందర్భంగా పూర విద్యార్థుల సంఘాన్ని ఏర్పాటు చేశారు. గౌరవాధ్యక్షులుగా బొడ్డేడ అప్పారావు, చైర్మన్ పిఎస్ అప్పారావు అధ్యక్షులు బళ్ల నాగభూషణం, ఉపాధ్యక్షులుగా పెతకం శెట్టి ఆది కోటి, కార్యదర్శి దాడి శివరామకృష్ణ, సహాయ కార్యదర్శి. పివి సత్యనారాయణ, కోశాధికారి పట్నాల కృష్ణమోహన్రావు, సహాయ కోశాధికారి కొత్తూరు రామారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కెవిఎస్‌వివి సత్యనారాయణ (పైసా మాస్టర్), పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని దేవిపురంలో సహస్రాక్ష రాజరాజేశ్వరీ దేవి పీఠం ఆవరణలో చీడికాడ మండలం, అప్పలరాజుపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో 1984-85 టెన్త్ బ్యాచ్ 30 మంది పూర్వ విద్యార్థులు శేఖరమంత్రి శ్రీనివాస్ మిత్రబృందం ఆధ్వర్యంలో కలుసుకున్నారు ఆత్మీయ సమ్మేళనానికి మాజీ ఎమ్మెల్యే, పూర్వ విద్యార్థిగా గవిరెడ్డి రామనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని అలనాటి మధురానుభూతులను గుర్తుచేసుకున్నారు.కార్యక్రమంలో శేఖర మంత్రి శ్రీనివాసరావు, సింగంపల్లి నాయుడు, శిలపరశెట్టి సత్యనారాయణ, కాళ్ళ వెంకట నరసింహారావు గొర్రిపోటు వెంకటలక్ష్మి,శివలక్ష్మి, భవాని, రాపేటి శ్రీనివాసరావు, సింగంపల్లి అప్పలనాయుడు కురచా దేముడు నాయుడు, గజ్జి ఈశ్వరరావు,ఎం ఎస్ బాబు పాల్గొన్నారు.


సబ్బవరంలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

కశింకోట: స్థానిక డిపిఎన్ జెడ్‌పి ఉన్నతపాఠశాల 1989-90 టెన్త్ బ్యాచ్ 120 మంది పూర్వ విద్యార్థులు ఆదివారం చౌదరి తోట ప్రమీల గార్డెన్స్‌లో కలుసుకొని ఆనందంగాగడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఎస్ఎస్ మాస్టర్ జివి అప్పారావు దంపతులను సత్కరించారు. నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరించారు కార్యక్రమంలో . ఆర్ త్రిమూర్తులు, గంగాజలం, పి వి ఆర్ ప్రభాకర్. డి శ్రీనివాసరావు,డి. నాగ అప్పారావు, సి హెచ్. సుందరి, బి. అరుణ, రజిని, మంగ రత్నం, శారద, నూకరత్నం పాల్గొన్నారు

'ఆకుల' ఫౌండేషన్ సేవలు అభినందనీయం


ఫౌండేషన్ గీతం సీడీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : ఆకుల హెల్పింగ్ ఫౌండేషన్ సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు అన్నారు .ఆదివారం తైపురం శ్రీవనం లేఅవుట్ లో ఆకుల హెల్పింగ్ ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఫౌండేషన్ గీతాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బుచ్చి పేట మండల ప్రాంతంలో పేద ప్రజలకు అనేక సేవలు అందిస్తున్న ఆకుల హెల్పింగ్ ఫౌండేషన్ అధినేత ఆకుల నాగేశ్వరావు అభినందించారు గడిచిన ఏడాది కాలంలో వికలాంగులకు పెన్సన్లు, సదరం సర్టిఫికెట్లు వంటి అనేక సేవలను గ్రామీణ ప్రజలకు ఫౌండేషన్ అందించిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజును సత్కరించి, ఆకుల హెల్పింగ్ ఫౌండేషన్ డైరీని బహుమతిగా అందించారు కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు తమరాన దాసు, పిఎసిఎస్ అధ్యక్షుడు దొండ నరేష్ వైస్ ఎంపిపి దొండ నారాయణమూర్తి, సర్పంచులు, ఎంపిటిసిలు, ఫౌండేషన్ టీం సభ్యులు పాల్గొన్నారు

ఆటో డ్రైవర్ల సాయం రెట్టింపునకు కృషి

ప్రజాశక్తి- చోడవరం : ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.30 వేల ఇచ్చేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. ఆదివారం చోడవరం ఆర్‌టిసి కాంప్లెక్స్ సమీపంలో నూతన ఆటో స్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం రూ.15 వేల అందిస్తుందని, దానిని రూ.30 వేలకు పెంచేలా ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్లకు నష్టం వాటిల్లిందన్నారు. చోడవరం ఆటో స్టాండ్ స్థలానికి పట్టా ఇచ్చి, భవనానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఆటో డ్రైవర్లు మద్యానికి బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.

గతంలో ఆర్‌టిసి బస్‌స్టాండ్ ముందున్న ఆటోస్టాండ్ స్థలాన్ని అన్నాక్యాంటీన్‌కు ఇవ్వడంతో, ఇపుడు మరొక స్థలాన్ని యూనియన్ కి ఇచ్చామన్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, సీఐ బి అప్పలరాజు, పట్టణ టిడిపి అధ్యక్షులు ఎర్రం శెట్టి చిన్న, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, సకురు కోటేశ్వరరావు, పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధి ప్రత్యేక గ్రామసభలు

ప్రజాశక్తి- కె.కోటపాడు : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానే కేంద్రం కొత్తగా అమలులోకి తెచ్చిన 'వికసిత్ భారత్ ఉపాధి, జీవనోపాధి హామీ మిషన్ (గ్రామీణ)- విబిజిరామ్ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 5న మండలంలోని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎపిఒ అప్పలరాజు తెలిపారు. ఈ నూతన చట్టం ద్వారా గ్రామీణ ఉపాధి హామీని 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం, ఉపాధి కల్పించని పక్షంలో నిరుద్యోగ భృతి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం, వేతనాల ఆలస్యం జరిగితే పరిహారం చెల్లించే విధానం వంటి కీలక మార్పులు అమలులోకి వస్తాయని వివరించారు. గ్రామసభల్లో గ్రామాభివృద్ధి ప్రణాళికలు, నీటి భద్రత, గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి అభివృద్ధి అంశాలపై చర్చ జరగనుందన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎపిఒ అప్పలరాజు కోరారు.

ఎపిటిఎఫ్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- దేవరాపల్లి: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్) నూతన సంవత్సర కేలండర్‌ను మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఆవిష్కరించారు. తారువలోని క్యాంపు కార్యాలయంలో మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడును ఎపిటిఎఫ్ మండల శాఖ ప్రతినిధులు, ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి బూడితోపాటు ఎంపిపి చింతల బుల్లిలక్ష్మి, జెడ్‌పిటిసి కర్రి సత్యం ,ఇతర నేతలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేలండర్‌ను ఆవిష్కరించారు కార్యక్రమంలో ఎపిటిఎఫ్ ప్రతినిధులు నౌడు అప్పా రావు, శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

సిపి శంఖబ్రత బాగ్చీ



ర్యాలీలో పాల్గొన్న మహిళలు

ప్రజాశక్తి - ఆరిలోవ : జీవితాలను చిన్నా భిన్నం చేస్తున్న మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రతబాగ్చీ కోరారు. విశాఖ మరియ మార్క్స్ (మహిళా అభివృద్ధి సంస్థ) ఆధ్వర్యంలో మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం అనే అంశంతో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీని ఆదివారం చేపట్టారు. సెయింట్ ఆన్స్ సొసైటీ అధ్యక్షులు సిస్టర్ సాండ్రినా ప్రారంభించిన ర్యాలీ ఆరిలోవ కాలనీ, చివరి బస్టాపు నుంచి వందలాది మహిళలతో తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సాగింది. అనంతరం తోటగరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన ప్రజా సమావేశానికి నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎంతో భవిష్యత్ ఉన్న నేటి యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా కుటుంబాల్లో శాంతి లేకుండా చేస్తున్నారన్నారు. మాదక ద్రవ్యాల ప్రభావం యువత ఆరోగ్యంపై ఎలా ఉంటుందో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాల గురించి యువతకు, కుటుంబాలకు అవగాహన కల్పించేందుకు ముందుకు వస్తున్న సంస్థలను ఆయన అభినందించారు. మాదక ద్రవ్యాల వాడకంతో కలిగే అనర్థాలను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో రాజన్ కుమార్ వివరించారు. డ్రగ్స్ వాడకంపై కలిగే న్యాయపరమైన శిక్షలు, చట్టాలపై సీనియర్ న్యాయవాది ఐ.ఎం.అహ్మద్ అవగాహన కల్పించారు. విశాఖ మరియ మార్క్స్ ఇన్‌చార్జ్ నిర్మల మాథ్యూ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆరిలోవ సిఐ మల్లేశ్వరరావు, మాజీ కార్పొరేటర్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు పాల్గొన్నారు.

ఒడిఎఫ్ గ్రామాల్లో ఇంటింటా సర్వే

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలో ఒడిఎఫ్ గ్రామంగా ఎంపికైన డి అగ్రహారంలో ఆదివారం ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో స్వచ్ఛత అవార్డు కోసం ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలు సేకరించారు ఈ ఏడాది జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్రం 2026 జనవరి ప్రకటించే స్వచ్ఛ అవార్డు కోసం ఈ సర్వే నిర్వహించారు. గ్రామంలో తడి పొడి చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ నిర్వహణ, గ్రామ పరిశుభ్రంగా ఉండడం మొదలైన అంశాలపై సర్వే నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ సర్వే కార్యక్రమానికి దేవరపల్లి మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ఆర్ గోపీనాథను ప్రత్యేక అధికారిగా నియమించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యశ్రీ, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ వి సత్యనారాయణ. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నాగ గంగాధర్‌కు సత్కారం

ప్రజాశక్తి- చోడవరం : స్థానిక రత్నం హోటల్లో ఆదివారం గవర కులస్తుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగగంగాధర్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్లు డేవిడ్, శరగడం సిమ్మినాయుడు, ఆడారి రాజా బొడ్డేడ రామునాయుడు, బీశెట్టి బాలాజీ, దాడి శ్రీనివాసరావు, దాడి నాగపువ్రావు, కనిశెట్టి ఈశ్వరరావు, కోరుబిల్లి దేవుళ్లు పాల్గొన్నారు

పారిశుద్ధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి -యస్ రాయవరం : మండలంలో తిమ్మాపురం, పెదగుమ్ములూరు గ్రామ పంచాయతీలలో అమలు జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్ఎస్ఎన్ మూర్తి ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గార్బేజ్ ఫ్రీ గ్రామ పంచాయతీల సాధన కోసం ప్రతి పంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డి ఎల్ పి ఓ మూర్తి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ బంగారు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్, గంగరాజు,నాగ ప్రభు పాల్గొన్నారు.

అంధుల ఆశా కిరణం లూయిస్ బ్రెయిలీ


అనకాపల్లిలో బ్రెయిలీ చిత్రపటానికి నివాళులు

ప్రజాశక్తి- అనకాపల్లి : అంధుల పాలిట ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ అని విజువల్లి చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అనకాపల్లి అల్లూరి జిల్లాల అధ్యక్షులు కొర్రుప్రోలు వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక వేల్పుల వీధి జీవిఎంసి గర్ల్స్ హైస్కూల్లో ఆదివారం కొరుప్రోలు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచంలోనే అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయవాది, మేధావి బ్రెయిలీ అన్నారు. మానసిక సామర్థ్యానికి వైకల్యం అడ్డు కాదని, ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించారన్నారు. అనంతరం 25 మంది అంధ నిరుద్యోగులకు దుప్పట్లను బయ్యవరం గ్రామానికి చెందిన సిద్ధ శ్రీను అందజేశారు. అంధ వికలాంగులకు బహుమతులను కెఎస్ఎన్.ప్రత్యూష అందజేశారు. విశాఖపట్నానికి చెందిన కే ఆనంద్ భోజనాలు సమకూర్చారు. పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి పల్లా పోతురాజు, విజువల్లి చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పారిశెట్టి అప్పారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు ఎరుకునాయుడు, జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : అంధుల పాలిట ఆశకిరణం లూయిస్ బ్రెయిలీ అని, హెచ్ఎం కేతిరెడ్డి సత్య రావు అన్నారు. దిబ్బిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైకల్యం ఉన్నా నిరాశ చెందకుండా పట్టుదలతో 15వ ఏటనే బ్రెయిలీ లిపిని కనుగొని చరిత్ర సృష్టించారన్నారు. లూయిస్ బ్రెయిలీ జీవిత చరిత్రను, బ్రెయిలీ లిపి ప్రాముఖ్యతను ప్రత్యేక ఉపాధ్యాయులు బి.ఎ.రాజు వివరించారు. పాఠశాలలో పనిచేస్తున్న అంధులైన ఉపాధ్యాయులు ప్రకాష్ కృషిని ఉపాధ్యాయులంతా కొనియాడారు. ప్రత్యేక ఉపాధ్యాయుడు బిఎ రాజన్నను సన్మానించారు.

నర్సీపట్నం రూరల్: లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పి.దమయంతి ఆధ్వర్యంలో బ్రెయిలీ చిత్రపటానికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రభాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రభాకర్ మాట్లాడుతూ, అంధుల క్రికెట్‌లో భారతదేశ మహిళలు ప్రపంచ కప్ గెలిచారని తెలియజేశారు. విద్యార్థులు అందరికి బిస్కెట్లు పంపిణీ చేశారు.

తగరపువలస : సాగర్‌నగర్‌లోని ప్రభుత్వ అంధ బాలికల ఆశ్రమ పాఠశాలలో దివీస్ లేబొరేటరీస్ ఆధ్వర్యాన లూయిస్ బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ కె.కవిత మాట్లాడుతూ, లూయిస్ బ్రెయిలీ లిపి అంధుల పాలిట వరమనిచ ఎంతో మంది అంధుల జీవితాల్లో వెలుగులు నింపిందని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి దివీస్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రిన్సిపల్ డి.విజయ మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించడానికి వైకల్యం ఆటంకం కాదన్నారు. ఈ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసి పైచదువులు చదివి గత డిఎస్‌సిలో ఉద్యోగం సాధించి ఈ పాఠశాలలోనే విధులు నిర్వహిస్తున్న టీచర్ మంగ అందరికీ ఆదర్శమన్నారు. దివీస్ సంస్థ ద్వారా నియమితులైన పిఇటి సత్యవతి కృషి ఫలితంగా పాఠశాల విద్యార్థిని పి.కరుణకుమారి ప్రపంచ అంధుల మహిళా క్రికెట్‌లో సత్తా చాటి భారత్ విజయానికి దోహదపడి, పాఠశాలకు, రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకొచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, దివీస్ ప్రతినిధి ఎ.శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంవిపి కాలనీ : విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్లాటినం హాలులో లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కె.కవిత, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, న్యాయ నిపుణుడు సీహెచ్ శరత్ కుమార్, అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయ, పూర్వ ప్రిన్సిపాల్ వెంకటరత్నం, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, వికలాంగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


బుచ్చయ్యపేటలో ప్రత్యేక ఉపాధ్యాయుడు రాజన్నకు సత్కారం

నేటి నుంచి ఎయు శతాబ్ది క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి -అనకాపల్లి :ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నాలుగో జోన్ క్రికెట్ పోటీలు ఈనెల 5 నుంచి 8 వరకు నాలుగురోజులుపాటు అనకాపల్లి ఎఎంఎఎల్ కాలేజీలో జరగనున్నాయనిప్రిన్సిపల్ డాక్టర్ జయ బాబు తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలలు కు చెందిన 78జట్లను నాలుగ జోన్లుగా విభజించిన యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం, 4వ జోనును ఎ.ఎం.ఎ.ఎల్.కళాశాలకు కేటాయించారు. జోనల్‌స్థాయి పోటీలు సోమవారం నుంచి ప్రారంభం కానుండగా, నాలుగుజోన్లలోనూ ప్రతిభ చూపి పైస్థాయిలో నిలిచిన నాలుగేసి జట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రెండోరౌండ్ పోటీల్లో పాల్గొంటాయి. ఎయులోనే ఫైనల్ పోటీలు జరుగుతాయని తెలిపారు. పోటీలలోపాల్గొన్న క్రీడాకారులకు మెడల్, సర్టిఫికెట్లు అందజేస్తారనికళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి.జయబాబు తెలియజేశారు. కళాశాలలోని స్పోర్ట్స్ కమిటీ,ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ పర్యవేక్షణలో పోటీలు జరుగుతాయని ప్రిన్సిపల్ డాక్టర్ జయ బాబు తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం


కేలండర్ ఆవిష్కరిస్తున్న కొండలరావు

ప్రజాశక్తి- దేవరాపల్లి : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి గట్రెడ్డి కొండలరావు అన్నారు. ఆదివారం మండలంలోని గరిసింగి పంచాయితీ చినగంగవరం శివారు రేగులబంద గ్రామంలో పర్యటించారు. 2026 నూతన సంవత్సర కేలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రజలు సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.. ప్రజలకు ఏ సమస్యలు వున్నా తనదృష్టికి తెస్తే, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మండల నాయకులు కిలపర్తి భాస్కరరావు, పెద్దాడ వెంకటరమణ ద్వారా పరిష్కరిస్తానని కొండలరావు అన్నారు.

సిఐటియు మహాసభకు తరలివెళ్లిన కార్మికులు



నక్కపల్లి నుంచి వెళుతున్న నేతలు, కార్యకర్తలు



పరవాడ నుంచి వెళుతున్న నేతలు, కార్యకర్తలు

ప్రజాశక్తి -నక్కపల్లి:సిఐటియు అఖిల భారత మహాసభ సందర్భంగా ఆదివారం విశాఖపట్నంలో బహిరంగ సభకు నక్కపల్లి నుండి సిపిఎం మండల కార్యదర్శి ఎం రాజేష్ ఆధ్వర్యంలో బస్సులో కార్మికులు తరలి వెళ్లారు. నాయకులు గోసల సోమేశ్వరరావు, అల్లు నాగేష్ కలిసి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో జరిగే పోరాటంలో యావత్ కార్మిక వర్గం ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్స్, పని గంటలకు పెంపునకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బర్నికాన రాము, మైలపల్లి మహేష్ బాబు, కాపరపు వరలక్ష్మ, కాళ్ళ లక్ష్మ, తదితరులు పాల్గొన్నారు.

పరవాడ : సిఐటియు అఖిలభారత మహాసభ ముగింపుగా ఆదివారం విశాఖలో నిర్వహించిన కార్మిక ర్యాలీ, బహిరంగసభలకు పలు ప్రాంతాల నుంచి కార్మికులు భారీగా తరలివెళ్లారు. పరవాడ మండలంలో పరవాడ, ఎన్‌టిపిసి, ఫార్మాసిటీ, లంకెలపాలెం, వాడ చీపురుపల్లి ప్రాంతాల నుండి కార్మికులు వివిధ వాహనాల్లో విశాఖపట్నం లో జరిగే బహిరంగ సభకు తరలి వెళ్లారు. వీరు వెళ్లే వాహనాలను పరవాడ పోలీస్ స్టేషన్ ఎదుట జెఎన్‌ఆర్‌ఎం కాలనీ వద్ద సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ సిఐటియు జెండాను ఊపి ప్రారంభించారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.అప్పలరాజు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యం, అన్నపూర్ణ, బంగారమ్మ, శ్రీనివాసరావు, రమణ పాల్గొన్నారు

యలమంచిలి టౌన్(రాంబిల్లి) : రాంబిల్లి మండలం నుండి సిఐటియు అఖిలభారత మహాసభకు తరలివెళ్లిన వాహనాలను సిఐటియు జిల్లా కార్యదర్శి జి దేముడు నాయుడు ప్రారంభించారు. మండలంలోని పలుగ్రామాల నుంచి కార్మికులు పెద్దఎత్తున ఉత్సాహంగా తరలివెళ్లారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు తో పాటు, ఎన్ ఏ ఓ బి, ఆటో, ముఠా, అంగన్వాడి, ఆశ వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

అచ్చుతాపురం మండలం నుంచి సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగాలిరాము ఆధ్వర్యంలో సిఐటియు నేతలు, కార్మికులు అఖిలభారత మహాసభ ముగింపు సందర్భంగా విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ర్యాలీకి, మున్సిపల్ స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభకు భారీగా కార్మికులు బయలుదేరి వెళ్లారు.

కశింకోట : విశాఖలో జరిగే సిఐటియు బహిరంగ సభకు కశింకోట నుంచి కార్మికులు, ప్రజాసంఘాల నేతలు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో ఐద్వా జిల్లా కార్యదర్శి డి డి వరలక్ష్మ, సిఐటియు నాయకులు దాకారపు శ్రీనువాసరావు, ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షులు కాకర శాంతి, శ్రీ దేవి, శివలక్ష్మి, క్రెబ్స్ కార్మికులు, ప్రజా సంఘాలు నాయకులు, ముఠా కార్మికులు, స్కీమ్ వర్కర్స్ తరలి వెళ్లారు.

పద్మనాభం : మండలంలోని పలు గ్రామాల నుండి సిఐటియు అఖిల భారత మహాసభకు రెండు బస్సులపై సుమారు 400 మంది తరలివెళ్లారు. రెడ్డిపల్లి, పద్మనాభం, కృష్ణాపురం, పొట్నూరు, అనంతవరం, రేవిడి, వెంకటాపురం, కొయ్యిపేట, విజయరామపురం, మద్ది గ్రామాల నుండి కార్యకర్తలు ఆదివారం విశాఖపట్నం తరలివెళ్లారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-నక్కపల్లి:నక్కపల్లి మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద హెూం మంత్రి వంగలపూడి అనిత ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని 54 మందికి సుమారు రూ29 లక్షల, 90 వేల 593 రూపాయల చెక్కులను హోంమంత్రి అందజేశారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యకర్తలకు సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా 76 మంది కార్యకర్తలను మంత్రి ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ, అడ్డురోడ్ జంక్షన్‌ను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత 16 నెలలుగా ఎన్డీఏ ప్రభుత్వ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గత పాలనలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షమం, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తోందని మంత్రి అనిత పేర్కొన్నారు.

అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నం రూరల్: లయన్స్ క్లబ్ నవ్య అంగర్ వీక్ (ఆహారం అవసరం) అనే కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి జడ్పీ హెచ్ హైస్కూల్, ఎలిమెంటరీ స్కూల్ పిల్లలకు అల్పాహారం అందజేశారు. అల్పాహారం అందించిన వెలగ నారాయణరావు, పద్మనాభుని చిన్న కన్నయ్య శెట్టి, అమలకంట ప్రియాంకను అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బేతిరెడ్డి విజయకుమార్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ నవ్య 25 సంవత్సరాలుగా నర్సీపట్నంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిసుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కర్రి రాంగోపాల్, క్లబ్ సభ్యులు విజయశాంతి, గొలుసు శ్రీను, పద్మనాభుని రాజశ్రీ, సుతపల్లి చైతన్య, క్లబ్ ట్రెజరర్ సుధీర్ కుమార్, పూడి అప్పారావు, స్కూల్ హెచ్‌ఎం రవి పాల్గొన్నారు

పలు చోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలో ఉపమాక పంచాయతీ శివారు సారిపల్లివానిపాలెం నుంచి రాజయ్యపేట వరకు కోటి రూపాయలు నాబార్డ్ నిధులతో నిర్మించనున్న రహదారి పనులకు ఆదివారం హెూం మంత్రి వంగలపూడి అనిత శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డుకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల పనులు చేపడుతున్నాన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలు రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. నాణ్యత లోపం లేకుండా త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చైతన్య, సర్పంచ్ ప్రగడ వీరబాబు, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

యస్ రాయవరం : మండలంలో దార్లపూడి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి ఆదివారం హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత శంకుస్థాపన చేశారు. ముందుగా దార్లపూడి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం దార్లపూడి నుండి ఏటికొప్పాక వరకు రూ. కోటి నాబార్డ్ నిధులతో 1663మీటర్ల సిసి రోడ్లుకు శంకుస్థాపన చేశారు. దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కస్తూరిబాగాంధీ నూతన భవనాలను ప్రారంభించారు. స్కూల్లో విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకించారు.కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నల్లపరాజు వెంకటరాజు, నియోజవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జడ్పిటిసి కాకర దేవి అల్లు నరసింహామూర్తి గ్రామ నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ భారాలు మోపం

ప్రజాశక్తి- నక్కపల్లి:విద్యుత్ చార్జీలు పెంచమని గతంలో హామీ ఇచ్చి, మాటను నిలబెట్టుకున్నామని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. నక్కపల్లి హెూంమంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద ఆదివారం విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచనని చెప్పి, ఐదు సంవత్సరాల్లో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, 32 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేశారన్నారు. విద్యుత్ చార్జీలపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని, ట్రూ ఆఫ్ చార్జీలు విషయంలో ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందని, ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ట్రూ ఆఫ్ చార్జీలు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ప్రతి యూనిట్ కు 13 పైసలు తగ్గించిందన్నారు.



మాట్లాడుతున్న హోం మంత్రి అనిత

వడ్డాది :కూటమి ప్రభుత్వం యూనిట్‌పై 13 పైసలు కరెంట్ చార్జీలను తగ్గించిందని టిడిపి జిల్లా అధ్యక్షుడు, స్టేట్ హౌసింగ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు తెలిపారు. ఆదివారం వడ్డాదిలో మాట్లాడారు. జగన్ రెడ్డి పాలనలో రూ.5.19లకు విద్యుత్ కొనుగోలు చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 4.70లకు కొనుగోలు చేస్తుందన్నారు.

కశింకోట: కమిషన్ల కోసం అధిక ధరలకు విద్యుత్‌ను కొనుగోలు చేసి వేలాది కోట్ల ప్రజాధనాన్ని జగన్ రెడ్డి లూటి చేసిందని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవిందా సత్య నారాయణ ఆరోపించారు. కశింకోటలో మీడియాతో మాట్లాడుతూ, గడచిన పాతికేళ్లలో తొలిసారిగా తగ్గించారన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల సతీష్, మాజీ ఎంపిపి పెంటకోట రాము, గ్రామ పార్టీ అధ్యక్షులు తాకాసి కృష్ణ, వేగి వెంకటరావు, వేగి దొరబాబు, దాసరి బాబు, వేగి సాయి, బొబ్బిలి పవన్, కోయిలాడ నాగు పాల్గొన్నారు.

యలమంచిలి టౌన్ : విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అన్నారు. స్థానిక పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం, ఛార్జీలు పెంచకపోగా, తగ్గించడం ప్రజల పట్ల చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గొర్లి నానాజీ, ఆడారు ఆదిమూర్తి, కోటారు సాంబశివరావు పాల్గొన్నారు.

గోపాలపట్నం : ట్రూ అప్ ఛార్జీలను ప్రభుత్వమే భరిస్తుందని ప్రభుత్వ విప్ గణబాబు పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2019- 2024 ట్రూ అప్ ఛార్జీల భారం వినియోగదారులపై పడకుండా కూటమి ప్రభుత్వం భరిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో టిడిపి నాయకులు కంపర ఆనంద్, యలమంచిలి ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక గ్రామసభ

ప్రజశక్తి గొలుగొండ : ఈనెల 5న నిర్వహించనున్న ప్రత్యేక గ్రామ సభల్లో వికసిత భారత్ ఉపాధి హామీ పథకం పై అధికారులు ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో కొత్తగా జోడించిన అంశాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలన్నారు. 100 రోజుల పని దినాలు 125 పని దినాలుగా పెంపు, పనుల అంచనా ప్రణాళిక, సాంకేతికంగా మార్పులు, వేతన చెల్లింపులపై తీసుకునే విధానాలపై ఈ గ్రామసభల ద్వారా పూర్తి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.



కెడి పేట మార్గంలో పొగ మంచు

పొగ మంచుతో పరేషాన్

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలో పలు ప్రాంతాల్లో ఆదివారం పొగ మంచు కురుస్తూనే ఉంది. దీంతో, ప్రజలు, వాహన చోదకులు పలు ఇక్కట్లు పడ్డారు. పొగ మంచు కారణంగా వృద్ధులు, చిన్నారులు ఇళ్లకే పరిమితమయ్యారు. వాహనదారులు సైతం అప్రమత్తంగా ప్రయాణం సాగించారు.

108 వాహనానికి సుస్తీ

-15 రోజులుగా మరమ్మతుకు నోచని అంబులెన్స్

-అవస్థలు పడుతున్న రోగులు

ప్రజాశక్తి -గొలుగొండ : 15 రోజులుగా గొలుగొండ మండలానికి చెందిన 108 వాహనం మరమ్మతులకు గురై అందుబాటులో లేదు. గొలుగొండ మండల కేంద్రంలో ఉండే 108 వాహనం మరమ్మ తుకు గురైంది. దీంతో సిబ్బంది ఉన్నతాధి కారులకు విషయాన్ని తెలియ పరచగా మరమ్మత్తుల కోసం వాహనాన్ని వైజాగ్ తరలించారు. వాహ నాన్ని తరలించి సుమారు 15 రోజులు అయినప్పటికీ అధికారులు నేటికీ కూడా వాహనాన్ని బాగు చేయించలేదు. దీంతో మండల వాసులకు 108 వాహనం అందుబాటులో లేదు. ఎవరికైనా అనారోగ్య సమస్య తలెత్తి 108కు ఫోన్ చేసినప్పుడు రోగులను ఆసుపత్రులకు తరలించేవారు. 108 వాహనం అందుబాటులో లేక పోవడతో రోగులంతా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి 108 వాహనాన్ని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలంతా కోరుతున్నారు.



108 వాహనం

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-జి.మాడుగుల:వాహనదారులు రికార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలనీ ఎస్సై సాయిరాం పడాల్ తెలిపారు. జి.మాడుగులలో ఆదివారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ బుక్, ఇన్సూరెన్స్, పీయూసీ సర్టిఫికెట్ వంటి రికార్డులు తమ వద్ద కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, ఓవర్‌లోడింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా తనిఖీలు కొనసాగుతాయని ఎస్సై తెలిపారు.

బిఎన్ రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలి

-దొండపూడి వద్ద సిపిఎం నిరసన



నినాదాలు చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-రావికమతం: చోడవరం నుంచి రోలుగుంట వరకు బియన్ రోడ్డు నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని మండలంలో దొండపూడి గ్రామం వద్ద బిఎన్ రోడ్డుపై గొయ్యిల్లో కూర్చుని సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికీ 18 నెలలు కావస్తున్నా బి ఎన్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లో ఈ రోడ్లన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత పాలకులకు ఈ రోడ్లు కనిపించ లేదా అని ఆయన ప్రశ్నించారు. ఈ రోడ్డులో ప్రయాణం చేసే పాదచారులు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అధిక బరువుతో గ్రానైట్ లారీలు ఈ రహదారి గుండా ప్రయాణిస్తుండటంతో శిథిలావస్థకు చేరుకుంటు న్నాయని తెలిపారు. బ్రిటిష్ కాలంలో కట్టిన బ్రిడ్జిలు కూలి పోయే పరిస్థితిలో ఉన్నాయన్నారు. తక్షణమే ఈ రోడ్డు పనులు ప్రారంభించక పోతే భారీ ఎత్తున ఆందోళన చేపడతామని గోవిందరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాంగి చంద్రయ్య, వంతల వాసు పాల్గొన్నారు.

నేడు మంత్రుల పర్యటన

ప్రజాశక్తి-నక్కపల్లి: యస్.రాయవరం మండలం అడ్డురోడ్డు రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని సోమవారం ఉదయం రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ప్రారంభిస్తారు. అనంతరం నక్కపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం టైప్ ఫోర్ హాస్టల్‌ను మంత్రులు ప్రారంభిస్తారు. అనంతరం ఉపమాక లో సచివాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం ఉపమాక ఆర్చ్ నుండి నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత వరకు జరిగే బైక్ ర్యాలీలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకం పంపిణీ చేపడతారు. పాయకరావుపేట నియోజకవర్గం పరిధిలో టెన్త్ చదువుకుంటున్న విద్యార్థులకు మంత్రులు సైకిళ్ళు పంపిణీ చేస్తారు.

గ్రామసభల్లో అవగాహన కల్పించాలి

ప్రజశక్తి గొలుగొండ : ఈనెల 5న నిర్వహించనున్న ప్రత్యేక గ్రామ సభల్లో వికసిత భారత్ ఉపాధి హామీ పథకం పై అధికారులు ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో కొత్తగా జోడించిన అంశాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలన్నారు. 100 రోజుల పని దినాలు 125 పని దినాలుగా పెంపు, పనుల అంచనా ప్రణాళిక, సాంకేతికంగా మార్పులు, వేతన చెల్లింపులపై తీసుకునే విధానాలపై ఈ గ్రామసభల ద్వారా పూర్తి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే రాజు

గుడ్డిప పాల సంఘం అధ్యక్షుడు మృతి

ప్రజాశక్తి: రావికమతం: మండలంలో గుడ్డిప గ్రామానికి చెందిన విశాఖ డైరీ పాల సంఘం అధ్యక్షులు పిల్లా కృష్ణ నాయుడు మృతి పట్ల చోడవరం శాసనసభ్యులు కెఎస్ఎన్ఎస్ రాజు సంతాపం వ్యక్తం చేశారు. గుడ్డిప గ్రామంలో కృష్ణం నాయుడు భౌతిక కాయానిఇక స్వగ్రామంలో నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుగా, పాల సంఘం అధ్యక్షులుగా గ్రామానికి అనేక సేవలందించిన కృష్ణం నాయుడు అకాల మరణం దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. నివాళి అర్పించిన వారిలో గేదెల సత్యనారాయణ ఉన్నారు.

ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి- పెదబయలు : ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉద్యోగావకాశాల కల్పనకు నిరుద్యోగ అభ్యర్థుల నుంచి ఈ నెల 6న సాయంత్రం ఐదుగంటల్లోగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉపాధి హామీ ఎపిఎం సూరిబాబు ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో సిఎఫ్‌డిడి యుజిఆర్‌వై ద్వారా కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్ లాజిస్టిక్, ఇతర రంగాలలో శిక్షణనిచ్చి, ప్రముఖ పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తారన్నారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ సమయంలో ఉచితంగా భోజన వసతి సౌకర్యం కల్పిస్తారన్నారు. ఉపాధి హామీ పథకంలో వంద రోజుల పని దినాలు పూర్తి చేసిన కుటుంబాలలో ఉన్న నిరుద్యోగ అభ్యర్థులకు ఉన్నతి ద్వారా శిక్షణ కాలంలో రోజుకు రూ.307 స్టైఫండ్ చెల్లింపు, వంద శాతం ఉద్యోగాలు కల్పించే అవకాశాలున్నాయని తెలిపారు మండలంలో కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఆధార్, రేషన్‌కార్డు జిరాక్సులు జతపరిచిన దరఖాస్తులను మంగళవారం సాయంత్రంలోగా అందజేయాలని ఎంపిపి సూరిబాబు సూచించారు.

ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరణ



నక్కపల్లిలో కేలండర్ ఆవిష్కరిస్తున్న హోం మంత్రి అనిత, తాతయ్యబాబు

ప్రజాశక్తి -నక్కపల్లి: నక్కపల్లి హెూం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద ఆదివారం హెూం మంత్రి అనిత ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. హెూం మంత్రి అనితతో పాటు రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, నియోజకవర్గ పరిశీలకులు సిహెచ్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండలం ప్రజాశక్తి విలేకరి హరిప్రసాద్, ఎస్‌రాయవరం ప్రజాశక్తి విలేఖరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

యలమంచిలి టౌన్ : ప్రజాశక్తి వార్షిక క్యాలెండర్‌ను ఆదివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దూళి రంగనాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతు ప్రజల పక్షాన, వాస్తవ దృక్పథంలో వార్తలు రాయటానికి ముందు ఉండే పత్రికల్లో ప్రజాశక్తి ముందు వరుసలో ఉంటుందన్నారు. ప్రజాశక్తి తెలుగు దినపత్రిక మరింత పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు కోటారు సాంబ,ఆడారి ఆదిమూర్తి, ఆడారి రమణబాబు,దాడి రమేష్, దంట్ల వెంకటస్వామి, రాజన సూర్య నాగేశ్వరరావు, కరణం రవికుమార్, గుర్రాల రాము, ప్రజాశక్తి యలమంచిలి టౌన్ రిపోర్టర్ దేవారపు ప్రసాద్ పాల్గొన్నారు.



యలమంచిలిలో ఆవిష్కరిస్తున్న చలపతిరావు

చురుగ్గా శ్మశాన వాటిక నిర్మాణ పనులు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలో చోద్యం గ్రామంలో సర్పంచ్ ఆదపు రెడ్డి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో శ్మశాన వాటిక నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ నిర్మాణానికి స్పీకర్ అయ్యన్న చొరవుతో ఉపాధి హామీ నిధుల నుంచి పది లక్షల రూపాయలు కేటాయించారు. ప్రస్తుతం ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి కాగా, దహనపరిచే భవనం నిర్మాణ దశలో ఉంది. మరో 15 రోజుల్లో పనులు పూర్తి చేసి సిద్ధం చేస్తామని నిర్మాణదారులు తెలిపారు.



శ్మశాన వాటికలో చేపడుతున్న పనులు

మూడో రోజుకు గోవాడ సుగర్స్ దీక్షలు



దీక్షలో నినాదాలు చేస్తున్న రైతులు, కార్మిక సంఘ నాయకులు

ప్రజాశక్తి- చోడవరం : కూటమి ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంతో చోవరం సహకార చక్కెర కర్మాగారం (గోవాడ సుగర్స్) ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి మూతబడడంతో చెరకు రైతులు, కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, రెడ్డిపల్లి అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది చెరకు గోవాడ సుగర్స్‌లోనే క్రషింగ్ జరపాలని, పాత బకాయిలు చెల్లించాలని అఖిలపక్ష రాజకీయ, కార్మిక సంఘాలు, రైతు, కార్మిక, వ్యవసాయ కూలీలు, ఇతర ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు రిలే దీక్షలు మూడోరోజుకు చేరుకున్నాయి. మూడోరోజున చెవిలో పువ్వు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి అప్పలరాజుతోపాటు సుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శరగడం రామనాయుడు మాట్లాడుతూ వ్యవసాయాధారిత చోడవరం, మాడుగుల, నర్సీపట్నం నియోజకవర్గాల్లో రెండు లక్ష మందికి పైగా జీవనోపాధిని పొందుతున్న గోవాడ సుగర్స్‌లో చెరకు క్రషింగ్ జరపకుండా, ఇక్కడ పండించిన రైతులను సంకిలిలోని ప్రైవేటు సుగర్స్‌కు తరలించడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గోవాడ సుగర్స్‌ను ఆధునికీకరించి, ఇక్కడ క్రషింగ్ చేయాలని, రైతులు, కార్మికులకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు కూలీ సంఘం కార్యదర్శి కోన మోహన్ మాట్లాడుతూ గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మూసేసి రైతులు, కార్మికులను అధోగతి పాలుచేయడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో రైతులు ఎస్.అప్పలనాయుడు కనిశెట్టి సుబ్బారావు, మళ్ల పెద్దప్పుడు, రాయి సూరిబాబు ఏడువాక హరికృష్ణ వేగి వెంకట అప్పారావు పాల్గొన్నారు

జెవివి కేలండర్ ఆవిష్కరణ



జెవివి కేలండర్ ఆవిష్కరిస్తున్న వర్మ, తదితరులు

ప్రజాశక్తి -అనకాపల్లి : అనకాపల్లి జిల్లా కేంద్రంలోని జన విజ్ఞానవేదిక (జెవివి) కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో జనవిజ్ఞాన వేదిక ముద్రించిన 2026 కేలండర్, డైరీని జిల్లా అధ్యక్షులు ఎంఎస్‌విఎస్‌పి.వర్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర నాయకులు కె. త్రిమూర్తులురెడ్డి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం ముద్రిస్తున్న కేలండర్, డైరీలకు ప్రత్యేక ప్రాచుర్యం ఆందన్నారు. కేలండర్, డైరీలను ఆదరిస్తున్న సైన్స్ అభిమానులకు, ఉపాధ్యాయులకు, ఇతర ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొలగాని వరప్రసాద్, కోశాధికారి బి.ఉమా మహేశ్వరరావు, జిల్లా నాయకులు శంకరప్రసాద్, కె.సుభాషిణి, అప్పలరాజు పాల్గొన్నారు.

సిఐటియు జాతీయ కౌన్సిల్‌కు ఐదుగురు

విశాఖ నుంచి ముగ్గురు, అనకాపల్లి నుంచి ఇద్దరు ఎన్నిక



ఆర్ శంకరరావు



సిహెచ్,రూపాదేవి



కెఎం.శ్రీనివాసరావు



ఆర్‌కెఎస్‌వి.కుమార్



పి.మణి

ప్రజాశక్తి - విశాఖపట్నం, అనకాపల్లి : సిఐటియు జాతీయ కౌన్సిల్‌కు విశాఖ, అనకాపల్లి జిల్లాల నుంచి ఐదుగురు ఎన్నికయ్యారు. విశాఖ నుంచి కెఎం.శ్రీనివాసరావు జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యునిగా, ఆర్‌కెఎస్‌వి.కుమార్, పి.మణి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా, అనకాపల్లి జిల్లా నుంచి ఆర్.శంకరరావు, సిహెచ్.రూపాదేవి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. గత నెల 31 నుంచి ఈ నెల 4 వరకూ విశాఖలోని ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో సిఐటియు 18వ అఖిల భారత మహాసభ జరిగిన విషయం తెలిసిందే. చివరి రోజైన ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు.